
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 19, జూలై 2025 16 పేజీలు





## బుద్ధ వనంను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

8వ పేజీలో..

- నాగార్జున సాగర్ విద్యుత్తు కేంద్రాన్ని సందర్శించిన భట్టి విక్రమార్క
- కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్: భట్టి విక్రమార్క
- రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుంది
- అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలి





# విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాలు.. సాధించాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 18

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం నాగార్జునసాగర్ లో పర్యటించారు. సాగర్ ప్రాజెక్టు మెయిన్ పవర్ హౌజ్ ను పరిశీలించారు. జెన్ కో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పవర్ హౌజ్ వివరాలను భట్టికి వెల్లడించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రంలోనూ.. అన్ని యూనిట్లలో ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యుత్తు ఉత్పత్తి జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారుగత కేసీఆర్ ప్రభుత్వ

2 లో..




# సాగునీటి ప్రణాళిక.. ఖరారు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. అడపాదడపా కురుస్తున్న వర్షాలకు భూమిలో తేమ ఏర్పడడంతో రైతాంగం దుక్కులు దున్ని కరిగట్లు సిద్ధం చేశారు. నారుమళ్లు కూడా నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉంచారు. వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయాలని

- ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటి సరఫరా
- సాగర్ ఎడమ కాలువ నీరు విడుదలకు రైతుల డిమాండ్
- ఇన్ ఫ్లో పెరిగితే ఈనెల 20న, లేదా ఆగస్టు 1న ఎడమ కాలువ నీరు విడుదల
- నీటి కేటాయింపుల నిర్ణయం
- ప్రారంభమైన వానాకాలం వ్యవసాయ పనులు

2 లో..





# సమస్యల లోగిళ్లలో... సంక్షేమం

- అద్దె భవనాల్లో.. అరకోర వసతులతో..
- నిర్వాహణ లేని మరుగుదొడ్లతో అవస్థలు
- పెండింగ్‌లోనే కాస్మోటిక్, డైట్ బిల్లులు
- షెడ్యూల్డ్ కులాలల్లోని కొన్ని వసతి గృహాల విద్యార్థులకు అందని దుస్తులు
- కటిక నేలపైనే నిద్రిస్తున్న బిసి వసతి గృహాల విద్యార్థులు
- ప్రహరిగోడలు లేక స్వైర్య విహారం చేస్తున్న పందులు, విష సర్పాలు
- విద్యార్థులకు తప్పని కోతుల బెడదలు..
- వెలుగులోకి అనేక సమస్యలు

2 లో..

ప్రభాతవార్త – భువనగిరి

ప్రహరిగడలు లేకపోవడం.. పందులు స్వైర్య విహారం చేయడం, ప్రాణాంతకమైన విష సర్పాలు



## విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు అలవర్చుకోవాలి

తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి

14వ పేజీలో..

# విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ పర్యటనలో భాగంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు.కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. రైతులు పండించిన పంటకు పెట్టుబడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ప్రజలకు అంతరాయం లేకుండా కరెంట్ అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్‌లో డిమాండ్‌కు తగ్గట్లుగా విద్యుత్ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గతేడాది మార్చి 24న 308.45 మిలియన్ యూనిట్ల కరెంట్ సరఫరా చేయగా.. ఈ ఏడాది 18 మార్చిన 335 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేసినట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికమని భట్టి చెప్పారు. గత ఏడాది మార్చి 8న 15,497 మెగావాట్ల హైడిమాండ్ ఏర్పడగా.. ఈ ఏడాది మార్చి 20న 17,162 మెగావాట్ల డిమాండ్ ఏర్పడిందని చెప్పారు. సుమారు 2000 మెగావాట్ల అదనపు డిమాండ్ ఉన్నప్పటికీ సెకన్ కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జెన్కో అధికారులతో సమీ నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష నిర్వహించారు .ముందుగా అధికారులు అన్ని అధికారులు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆయా పవర్ ప్రాజెక్టుల వారిగా ప్రస్తుత పరిస్థితిని వివరించారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశ నిర్దేశం చేస్తూ... అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట లలోని అన్ని యూనిట్లు వినియోగంలో తీసుకురావాలన్నారు. నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు .పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని , అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతివారం సమీక్షించాలని, ముందు నుండే సమీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం పవర్‌కు డిమాండ్ పెరుగుతున్న దని, సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, దీనిపై అధ్యయనం చేసి పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అప్డేట్ అయ్యేలా చూడాలన్నారు. ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీ పై దృష్టి సారించాలని, ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు. గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ను అందించగలిగామని, ఇందుకుగాను ఆయన శాఖలోని అధికారులు, సిబ్బందిని అభినందించారు. విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రి పాఠి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొండ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్, హైడల్ డైరెక్టర్ పి. బాలరాజు, సిఇ నారాయణ, ఎస్ఈ లు వెంకటరమణ , ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం, సివిల్ ఎస్ ఈ డి .రామకృష్ణారెడ్డి, సి ఈ మంగేష్ కుమార్,ఈ ఉపేందర్ తదితరులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

# సాగునీటి ప్రణాళిక ఖరారు

(మొదటి పేజీ తరువాయి..)

డిమాండ్ చేస్తున్నారు. మరో 10 రోజులు గడిస్తే జూలై మాసం పూర్తికానున్నందున వ్యవసాయ పనులు ముగించే దిశగా రైతులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి నాట్లు వేశారు. విద్యుత్తు సౌకర్యం ఉండడంతో బోర్లు బావల ద్వారా నీటిని సాగుచేసిన భూములకు మళ్లిస్తూ ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నారు. ఎడమ కాలువ కింద వరి సాగు చేస్తున్న రైతులు మాత్రమే సాగర్ నీటి విడుదలకు ఎదురుచూస్తున్నారు. నీరు విడుదల కాగానే వారం పది రోజుల్లో నాట్లు వేసే కార్యక్రమం పూర్తిచేసేలా రైతులు ఏర్పాట్లు చేసుకున్నారు. జూలై మాసంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కి పైన ఉన్న ప్రాజెక్టుల నుండి వరద నీరు చేరడంతో నీటి విడుదల విషయమై అధికారులు ఆలోచిస్తున్నారు. ఇప్పటికే రైతు సంఘాల నాయకులు, రాజకీయ పక్షాల నేతలు, రైతులు సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు కూడా చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు వరద పెరిగితే ఈ నెల 20న లేదా ఆగస్టు ఒకటిన ఎడమ కాలువ నీరు విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వానాకాలం సీజనకుగాను వివిధ ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు నీటి విడుదల ప్రణాళికను రాష్ట్రస్థాయి సమగ్ర నీటి ప్రణాళిక యాజమాన్య కమిటీ ఖరారు చేసింది. ఈనెల 16న హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో జిల్లాలోని నాగార్జునసాగర్, ఏ ఎమ్ ఆర్ పి, అసిఫ్ నగర్, డిండి, ఎస్సారెస్పీ స్టేజి 2, మూసి ఎత్తిపోతల పథకాల కింద ఈ వానాకాలంలో ఎన్ని ఎకరాలకు సాగునీరు విడుదల చేయాలో నిర్ణయించారు. 9,23,500 ఎకరాలలో పంటల సాగుకు నీటిని విడుదల చేసేలా కమిటీ నిర్ణయించింది. నీటిని వృధా చేయకుండా ఆన్ ఆఫ్ పద్ధతిలో ఇవ్వాలని సదరు కమిటీ ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టుల కింద చివరి భూములకు నీరు అందేలా చూడాలని సూచించింది. చివరి భూములకు నీరందకపోవ డంతో రైతులు నష్టపోతున్నారు. వందలాది ఎకరాలు బీళ్లుగా ఉంటున్నాయి. దీంతో ప్రాజెక్టుల కింద చివరి భూములకు నీరందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కమిటీ సూచించింది. ఏ ఏ ప్రాజెక్టుకు ఎన్ని టీఎంసీల నీటిని అందించాలో కేటాయింపులు చేశారు. అందుకు అనుగుణంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగు ప్రణాళిక ఖరారు చేశారు. ముందుగా సూర్యాపేట జిల్లాలో సాగర్ ఎడమ కాలువ కింద ఎత్తిపోతల పథకాలతో కలుపుకొని 2,29,961 ఎకరాల ఆయకట్టు ఉండగా వానాకాలం సాగుకు 18 టీఎంసీల నీటిని కేటాయించారు. సాగర్ ఎడమ కాలువ కింద సూర్యాపేట జిల్లాలో మెజారిటీ ఎకరాలు సాగు అవుతున్నాయి. ఎస్సారెస్పీ స్టేజి 2 కింద సూర్యపేట జిల్లాలో 2,14,080 ఎకరాలకు నీరు ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వచ్చే ఇన్ఫ్లో ఆధారంగా ఎంత నీరు విడుదల చేయాలో ఖరారు కావాల్సి ఉంది. మూసి ప్రాజెక్టు కింద 30 వేల ఎకరాలకు 4.28 టీఎంసీల నీటిని ఇవ్వాలని నిర్ణయించారు. డిండి ప్రాజెక్టు కింద 12,975 ఎకరాలకు సాగునీరు అందించాలని నిర్ణయించిన కమిటీ వచ్చే ఇన్ఫ్లో ఆధారంగా ఎంత నీటిని విడుదల చేయాలనేది నిర్ణయించాల్సి ఉంది. నీటి కొరత కారణంగా పలు ప్రాజెక్టుల కింద ఎన్ని టీఎంసీల నీటిని కేటాయించాలో నిర్ణయం తీసుకోలేదు. ఆసిఫ్ నహర్ ప్రాజెక్టు కింద 15,245 ఎకరాలకు 1.5 టీఎంసీల నీరు కేటాయించారు. ఇక నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ జిల్లాలో 1,44,727 ఎకరాల ఆయకట్టు ఉండగా వానాకాలం సాగుకు 16.5 సున్న టీఎంసీల నీటిని కేటాయించారు. అదేవిధంగా ఏ ఎం ఆర్ పి, ఎస్ ఎల్ బి సి కింద 2,76,461 ఎకరాల నాయకత్ ఉండగా 28 టీఎంసీల నీటిని కేటాయించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు శ్రీశైలం నుండి వరద నీరు చేరితే ఇన్ఫ్లో పెరగగానే సాగర్ ఎడమ కాలువకు ఈనెల 20న లేదా ఆగస్టు ఒకటిన నీటిని విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది. ఈ లోపు వర్షాలు భారీగా కురిస్తే సాగర్ ప్రాజెక్టుకు నీరు చేరితే విడుదల చేయనున్నారు. రైతాంగం అంతా వర్షాలు కురవాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తున్నారు. రైతులు ఎరువులు, విత్తనాలు అన్ని సిద్ధం చేసుకున్నారు. రైతు భరోసా పైకం కూడా రైతుల ఖాతాల్లో జమ అయ్యింది. కొందరు రైతులు వ్యవసాయ పనులకు పెట్టుబడి నిమిత్తం బ్యాంకులు, వ్యవసాయ పరపతి సహకార సంఘాల నుండి రుణాలను తీసుకుంటున్నారు. సహకార సంఘాల్లో దీర్ఘకాలిక, స్వల్పకాలికరుణాలను కూడా పొందుతున్నారు. గత సంవత్సరం రెండు సీజన్లలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగబడి వచ్చింది. ఈసారి కూడా వాతావరణ పరిస్థితులు, వర్షాలు సమృద్ధిగా కురిస్తే రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధిక దిగుబడి సాధనకు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు ఇస్తున్నారు. వరితోపాటు పత్తి, కంది, పెసర, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలను కూడా సాగు చేస్తున్నారు.

# సమస్యల లోగిళ్లల్లో సంక్షేమ వసతి గృహాలు

(మొదటి పేజీ తరువాయి..)

సంచరించాల్సిన దుస్థితి నెలకొనడంతో కొన్ని వసతి గృహాల్లోని విద్యార్థులు బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి యాదాద్రి జిల్లాలో కొట్టొచ్చినట్లు కన్పించింది. సంక్షేమ వసతి గృహాల పనితీరుపై ప్రభాతవార్త ప్రతినిధుల బృందం గురువారం చేసిన విజిట్‌తో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలను సాధించేందుకు జిల్లా కలెక్టర్ నూతన వొరవడికకు శ్రీకారం చుడుతున్నా జిల్లాలో కొన్ని సంక్షేమ వసతి గృహాల్లో మౌళిక సదుపాయాల కల్పన ఆశించిన మేరకు కన్పించడం లేదు. వసతి గృహాల్లో ఉండి విద్యాబోధన చేసే విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను వడ్డించడానికి ప్రభుత్వం గణనీయంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచినా అనేక వసతి గృహాలకు కనీసం ప్రహరిగోడలు లేకుండా పోయాయి. ప్రభుత్వం ఇటీవల అమ్మా.. ఆదర్శ పాఠశాలల కింద రూ.లక్షలు వెచ్చించి మరమ్మత్తు పనులు చేపట్టానా సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యామ్నయ చర్యలు తీసుకోకపోతుండటం తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా పరిధిలోని మండలాల్లో ఉన్న వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన మంచినీటి ఆర్ఓ ప్లాంట్లు సైతం పనిచేయకపోతుండటంతో నల్లాల ద్వారా పంపిణీ జరిగే నీటిని సేవించి దహార్తిని తీర్చుకుంటున్నారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాల, గిరిజన అభివృద్ధి శాఖలు, వెనుకబడిన తరగతుల శాఖ, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వేర్వేరుగా వసతి గృహాలను నిర్వహిస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల ఆధ్వర్యంలో 21 వసతి గృహాలు నిర్వహిస్తుండగా అందులో 5 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. 16 మాత్రమే ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్నారు. గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 8 వసతి గృహాలు కొనసాగుతున్నాయి. వెనుకబడిన తరగతుల ఆధ్వర్యంలో 15 ప్రీ మెట్రిక్ వసతి గృహాలు కొనసాగుతుండగా, అందులో 10 బాలురు, ఐదు బాలికలకు వసతి గృహాలు ఉన్నాయి. ఇందులో 5 వసతి గృహాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.

### కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంగింగ్‌లోనే..

యాదాద్రి భువనగిరి జిల్లాలో జనవరి 2025 నుంచి ఏప్రిల్ వరకు, జూన్, జులై మాసాలకు సంబంధించిన కాస్మోటిక్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. జిల్లాలో కొన్ని వసతి గృహాల విద్యార్థులకు డైట్ బిల్లులు చెల్లించాల్సి ఉంది.

### ప్రభాతవార్త విజిట్‌లో వెలుగులోకి వచ్చిన సమస్యలు..

ఆత్మకూర్(ఎం.) మండలంలో బోరు రిపేరుకు నోచుకోకపోవడంతో తాగునీటి సమస్య నెలకొంది. బిసి బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు కనీసం దుస్తులు, నోటు పుస్తకాలు వచ్చిన దాఖలాలు లేవు. రాజాపేట మండలంలో మూడు సంక్షేమ వసతి గృహాలు ఉన్నప్పటికీ విద్యార్థులు లేక నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం అవి మందుబాబులకు అడ్డాలుగా మారాయి. రామన్నపేటలో వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్వాహణ సక్రమంగా నిర్వహించడం లేదు. తుర్కపల్లి మండలంలో సైతం బిసి హాస్టల్ ఉన్నప్పటికీ విద్యార్థులు లేక మూతబడింది. బీబీనగర్ మండలంలో బిసి బాలికలు, బిసి బాలుర వసతి గాహాలు అద్దె భవనాల్లో కొనసాగుతుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇక్కడ విద్యార్థులకు మంచినీటిని సరఫరా చేయాల్సిన ఆర్ఓ ప్లాంట్లు సక్రమంగా పనిచేయడం లేదు. చౌటుప్పల్ మండలంలోని తూఫ్రాన్‌పేట గ్రామంలో బిసి, ఎస్సీ వెల్ఫేర్ వసతి గృహాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అంకిరెడ్డిగూడెంలో కొనసాగే మైనార్టీ గురుకుల పాఠశాల సైతం అద్దె భవనంలోనే కొనసాగుతుండటంతో ఇక్కడి విద్యార్థులు తీవ్ర అసౌకర్యాలకు గురౌతున్నారు. గుండాల మండల కేంద్రంలోని బిసి బాలుర వసతి గృహానికి ప్రహరిగోడ లేకపోవడంతో ఒకవైపు పందులు స్వైర విహారం చేయడం, మరోవైపు ప్రాణాంతకమైన విష సర్పాలు సంచరిస్తుండటంతో విద్యార్థులు బిక్కుబిక్కు మంటూ జీవనం గడపాల్సిన దుస్థితి నెలకొంది. ఇక్కడ మరుగుదొడ్లకు, మూత్ర శాలలకు డోర్లు బిగించాల్సి ఉంది. జిల్లా పరిధిలోని అనేక వసతి గృహాల్లో కోతుల బెడద నెలకొంది. జిల్లా పరిధిలోని కస్తూరిబా పాఠశాలలల్లో కొన్నింటికి ప్రహరిగోడలు లేవు. దీంతో మూగ జీవాలు పాఠశాలల ఆవరణలో సంచరిస్తున్నాయి.

### బిసి వసతి గృహాల్లో కటిక నేలపైనే నిద్ర హారాలు..

ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ వసతి గృహాల నిర్వాహణకు అధిక నిధులు మంజూరు చేస్తూన్నట్లు కన్నించినా క్షేత్ర స్థాయిలో మాత్రం విద్యార్థులు నేలపై కార్పెట్లు, బెడ్‌షీట్లు వేసుకుని కటిక నేలపైనే నిద్ర పోవాల్సిన దుస్థితి నెలకొంది. చలికాలం వచ్చిందంటే కటిక నేలపై విద్యార్థులు తీవ్ర ఇక్కట్ల నడుమ కాలం వెల్లదీయని పరిస్థితి నెలకొంది.

### వసతి గృహాల్లో స్కావెంజర్లు కవరు..

వసతి గృహాల్లో మరుగుదొడ్లు, మూత్ర శాలలను శుభ్రం చేయడానికి స్కావెంజర్లు కరువయ్యారు. వసతి గృహాల్లో వంట చేసే సిబ్బందిచే వీటిని శుభ్రం చేయించాల్సిన పరిస్థితి కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది.

# గంజాయి రవాణా చేస్తున్న ముఠా అరెస్టు

**రూ 83,500 విలువైన 340 గ్రాముల గంజాయి సీజ్.**
**10 సెల్ ఫోన్ లు, రూ.9500 నగదు స్వాధీనం ..**
**10 మంది నిందితుల రిమాండ్ .**
**శివరాం రెడ్డి డీఎస్పీ**

**నల్లగొండ నకిరేకల్, జూలై 18 , ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ముఠా సభ్యులను నకిరేకల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు శుక్రవారం నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు . నకిరేకల్ పోలీసు స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలు వెల్లడించారు. డిఎస్పీ వివరాల ప్రకారం సాయి ప్రియ హోటల్ వెనుక గడ్డివాముల సమీపంలో ని ఓ ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని విశ్వసనీయమైన సమాచారం పోలీసులకు అందటంతో నకిరేకల్ పోలీసులు దాడి చేసి నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పీ చెప్పారు . దాడుల్లో ఒడిశా స్టేట్ కలహాండి జిల్లా ధంసార గ్రామానికి చెందిన కిషోర్ టండన్ ను అదుపులోకి తీసుకొని విచారంచిగా... కిషోర్ టండన్ నకిరేకల్ లో ని నారాయణ స్వామీ డైరీ పామ్ ఓనర్ వద్ద కార్ డ్రైవర్ గా పనిచేస్తూ పట్టణ శివారులో ని సాయి ప్రియ హోటల్ వెనుక ఓ అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు . అతనికి గంజాయి సేవించే అలవాటు ఉంది . దీంతో తన గ్రామంల్ ని తన బంధువు భోలానాద్ వద్ద కొనుగోలు చేసి తను కొంత సేవించి మిగిలినది ఆదిక ధరకు పట్టణంలో ని కొందరికి విక్రయించేవాడని తెలిపారు . రైస్ మిల్లు లో పనిచేసే బిహార్ స్టేట్ కు చెందిన అర్జున్ కుమార్ దాస్, అనిల్ మండల్, షేక్ అబ్బు, బికాస్, వికాస్ లకు 500 గ్రాముల చొప్పున విక్రయించినట్లు నేరం అంగీకరించాడు. అలాగే గంజాయి సేవించడం అలవాటు ఉన్న పట్టణానికి చెందిన క్రాంతి, సంతు



అలియాస్ సంతోష్, అఖిల్ రెడ్డి, సియాం, శ్రీకాంత్ నాగేందర్ లతో పాటు మరి కొంత మందికి 50 గ్రాముల చొప్పున విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు . కిషోర్ టండన్ ఇచ్చిన సంచారంతో మిగిలిన నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ చెప్పారు. వీరివద్ద నుంచి 3 కిలోల 40 గ్రాముల గంజాయి, 10 సెల్ ఫోన్ లు ,రూ 9500 నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పి శివరాం రెడ్డి పేర్కొన్నారు . పరారీలో ఉన్న మరికొంతమంది నిందితులను త్వరలోనే అరెస్టు చేయనున్నట్లు డిఎస్పి చెప్పారు. ఈ గంజాయి విక్రయదారులను గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకోవటంలో చాకచక్యంగా వ్యవహారించిన నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, నకిరేకల్ సిఐ రాజశేఖర్,ఎస్ఐ బి లచ్చిరెడ్డి, సిబ్బంది వై. వెంకటేశ్వర్లు, ఏ,సుధాకర్, ఏం వి. సురేష్, డి. శ్రీకాంత్, టి. శ్రీనివాస్, హోంగార్డు , ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు .

## పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 18:*

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ చెలింపుల విషయంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు రెండేనని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హాలియా డివిజన్ కమిటీ సమావేశం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఫీజుల బకాయిలు చెల్లించలేదు. పైగా ఆర్థిక పరిస్థితి బాగా లేదని బుకాయిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పథకానికి సవరణలు చేసి ముందు విద్యార్థుల డబ్బులు పెట్టి చదువుకోవాలని తర్వాత మేము ఫీజు రీయింబర్స్ చేస్తామని వాదిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు చదువుతున్నారు. వారికి గత ప్రభుత్వాల బకాయి, కాంగ్రెస్ ఇవ్వాల్సిన నిధులు కలిపి 8,158 కోట్లు నిధులు ఇవ్వాలి. ప్రైవేట్ కళాశాలలు, విద్యాసంస్థలు విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం ఇవ్వడం లేదని పేరుతో విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు





గురిచేస్తున్నా రన్నారు. తక్షణమే ప్రభుత్వ విద్యారంగ సమస్యలు, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ కు పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్, డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్, సాయి, వర్షిత్, శివ , నరేష్, ఇమ్మనియాలు, నరేష్, బ్రమ్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంఘాల బలోపేతానికి కృషి: డిఆర్డిఏ పిడి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 18:*

ఇందిరా మహిళా శక్తి సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు పాల్గొని మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలోని 4,190 సంఘాలకు 4 కోట్ల 1 లక్ష 34 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు, అదేవిధంగా 53 సంఘాలకు 90 లక్షల 54 వేల రూపాయలు లోన్ బీమా, ప్రమాద బీమా, 253 సంఘాలకు 42 లక్షల 49వేల బ్యాంకు లింకేజీ రుణాలు, శ్రీనిధి రుణాలు అందజేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీ డి శ్రావణ్ కుమార్, డిపిఎంలు రామలింగయ్య, వీరయ్య, ఆయా మండలాల ఏపీఎంలు కళావతి, అశోక్ కుమార్, లక్ష్మీనారాయణ, నరసింహ, యాదయ్య, శ్రీలేఖ, సిబ్బంది నరసింహ చారి, యాదయ్య, బాలు నాయక్, విజయ్ కుమార్, శేఖర్, సత్యనారాయణ, లింగయ్య, అధ్యక్షురాలు జీవిత తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల రూరల్, జులై 18, ప్రభాతవార్త :** తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణం లోని సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబ రాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వ్యాపారవేత్తలుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి తోటి అతివలలకు ఆదర్శంగా నిలవాలన్నారు. సంబరాలలో భాగంగా నల్గొండ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు ఆవుల మాధవిని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు.

## నేరాలు-దారుణాలు

### డీసీపీ ఆధ్వర్యంలో నాకాబంది

*తుర్కపల్లి, జూలై 18 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారు లోని జగదేవ్పూర్ ప్రధాన రహదారి ఎన్ హెచ్ 161 ఏ ఏ వద్ద భువనగిరి డిసిపి ఆక్షాంష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాకాబండి నీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సు లను,వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండ సి పి సుధీర్ బాబు ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందితో కలిసి నాకాబంది నిర్వహించినట్లు తెలిపారు. పాపిలాన్ డివైస్, బ్రీత్ అనలైజర్ తో అనుమానితులను తనిఖీ చేసినట్లు తెలిపారు. 71 వాహనాలను చెక్ చేయడం జరిగిందని అందులో ద్విచక్ర వాహనాలు 32,ఆటోలు 12,ఫోర్ వీలర్స్ 21, ఇతర వాహనాలు 13 అందులో సరియైన పత్రాలు లేని ఏడు వాహనాలకు చలాన్ విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు, ఎస్సై తగ్గియోద్దీన్, ఏఎస్ఐ బాల నరసింహ, పోలీసులు పాల్గొన్నారు

### భువనగిరిలో దొంగల బీభత్సం తాళాలు వేసి ఉన్న ఇండ్లలో దోపిడి

*భువనగిరి రూరల్ జూలై 18 ప్రభాతవార్త :*



పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గురువారం రాత్రి మూడు ఇండ్లలో దొంగలు బీభత్సం సృష్టించారు. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి రెండు గంటల సమయంలో మన్నే వెంకట్ రెడ్డి ఇంట్లోకి ప్రవేశించిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు మొదటగా సీసీ కెమెరా ధ్వంసం చేసి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో చొరబడి 40 వేల రూపా యలు, 250 గ్రాముల వెండితోపాటు, 5తులాల బంగారం దోచుకొని అనంతరం మోటకొండూరు మండలం ఎంపీడీవో గా పని చేస్తున్న ఇందిరా ఇంట్లోకి చొరబడి 6 తులాల బంగారంతో పాటు, 40 వేలు నగదు దోచుకొని మరొక ముస్లిం వాళ్ళ ఇంట్లో చొరబడి ఏమి దొరకక పోవడంతో తిరిగి వెళ్లారు. సీసీ కెమెరాలలో కనిపించిన దృశ్యాల మేరకు ఇద్దరు వ్యక్తులు తాళాలు వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ గా చేసుకొని దోపిడీ చేయడం పోలీసులకు సవాలుగా మారారు. బాధితుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ కెమెరాలు లోని దృశ్యా లను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పెట్రో లింగ్ నిర్వహించే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని పలువురు కోరారు.

## కట్టంగూర్ లో ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కట్టంగూర్,జూలై 18, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రములో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణా రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనముగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామనుగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాలనరసింహగౌడ్, పిట్టంపల్లి మాజీ సర్పంచి పనస సైదులు, మల్లారం మాజీ సర్పంచి దాసరి సంజయ్, మాజీ ఉప సర్పంచి అంతటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నోముల వెంకటేశ్వర్లు, జీడిపెల్లి ఉపేందర్ రెడ్డి, పోగుల నరసింహ, పోగుల అంజయ్య, మేడి రాములు, అంతటి అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్లు రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులు, మునుగోటి ఉత్తరయ్య, అంతటి నాగేష్, బిఆర్ఎస్ నాయకులు కల్లెం నాగేష్, బిఆర్ఎస్ యూత్ నాయకులు పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమగ్రాభివృద్ధికి కృషి



**కోదాడ జూలై 18 (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తుందని, ప్రతి మహిళ కోటీశ్వరాలు కావాలననేదే ప్రభుత్వం లక్ష్యం అని, ఇందిరా మహిళా శక్తి సంఘాలకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందించి వ్యాపార వేత్తలుగా తీర్చి దిద్దుతున్నట్లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణం లో జరిగిన 6 మండలాల మహిళా సమాఖ్య సభ్యులతో ఇందిరా మహిళ శక్తి సంబరాలు 2025 లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి పాల్గొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎవరి మీద ఆధార పడకుండా స్వయంగా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎస్ హెచ్ జి ల ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందిస్తుందని తెలిపారు. ఎస్ హెచ్ జి ల ద్వారా టైలరింగ్, డైరీ ఫారం, కోళ్ల ఫారం, ఇందిరా మహిళా శక్తి ద్వారా క్యాంటీన్స్, బస్సు లు, బ్యూటీ పార్లర్, మిల్క్ పార్లర్, ఫిష్ మొబైల్స్ వాహనాలు, త్వరలో గోదాం లు,మునగాలలో మహిళలకి పెట్రోల్ బంక్ , అనంతగిరి మండలం శాంతి నగర్‌లో మునగాల మండలం రేపాల గ్రామంలో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామని వీటి ద్వారా మహిళలు వ్యాపారం చేసి కోటీశ్వరులుగా మారాలని ఆకాంక్షి ంచారు. నియోజకవర్గం లో 5050 సంఘాలలో 51900 మంది సభ్యులు ఉన్నారని అలాగే మిగిలిన మహిళలు తప్పకుండా ఎస్ హెచ్ జి లో చేరాలని సూచించారు. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ . ప్రభుత్వం మహిళా సంఘాలకి పెట్టుబడి సహాయం అందిస్తుందని మీరు ఎ వ్యాపారం చేస్తే అధిక లాభాలు వస్తాయో ఎంపిక చేసుకొని వస్తేపెట్టుబడి సహాయం అందజేస్తామని తెలిపారు. ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు కి 64 లక్షల సహాయం అందిస్తామని దీని ద్వారా గ్రామాల నుండి ప్లాస్టిక్ సేకరించి కేటగిరిలా వారీగా విభజించి రి సైకిలింగ్ చేసి వ్యాపారస్తులకి విక్రయించాలని సూచించారు. మహిళలచే 1.20 కోట్ల రూపాయలతో పెట్రోల్ బంక్ , 15 లక్షలచే ధాన్యం భద్రపర్చుటకి గోదాం లు నిర్మా ణం, సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు కి పెట్టుబడి సహా యం అందజేస్తామని తెలిపారు. ప్రతి నెల సంఘం సభ్యులు మీటింగ్ లు నిర్వహించాలని, మండల సమాఖ్య మీటింగ్ లకి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారులు హాజరు అయి తమ సమస్యలు తెలియజేయాలనీ సూచించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకంతో 10,700 మంది నూతనంగా అడ్మిషన్ తీసుకు న్నారని టీచర్లతో పాటు తల్లిదండ్రులు కుడా శ్రద్ధ వహించాలని తెలిపారు. మహిళలు బలంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుంది, మంచి పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడీ ల ద్వారా అందిస్తున్నామని సూచించారు. నియోజకవర్గం లోని బ్యాంకు లింకేజి ద్వారా 232 మహిళా సంఘాలకి 32.06 కోట్లు,3862 మహిళా స్వయం సంఘాలకి బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీ కింద 12,99,07,000 చెక్ ని సభలకి అందజేశారు. ఈ సమావేశంలో ది ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,ఇందిరా మహిళా శక్తి డైరెక్టర్ సునీత,ఎ పి డి సురేష్, ఎ పి యమ్ లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఉపాధ్యక్షు లు, సభ్యులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మునగాల జూలై 18 (ప్రభాతవార్త)** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రం లో ప్రజా చైతన్యం కోసం ఏర్పాటు చేసిన కళా జాత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి అందేలా అవగాహన కల్పించటం జరుగుతుందని తెలిపారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మజూరు చేసి అందుకోవటం జరుగుతుందని అన్నారు .వడ్డీ లేని రుణాలను అందించి ప్రతి మహిళ ను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం గా పని చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచిత రేషన్ కార్డులు అందించటం జరుగుతుందన్నారు ఐదు వందలకు గ్యాసు సిలెండర్ ప్రతి ఒక్కరికి ఇవ్వటం జరుగుతుందని తెలిపారు ఈ వర్ష కాలం సీజన్ కావడం తో ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రత పాటించి మురుగు నీటి నిల్వలు లేకుండా చూడాలని ఈగలు దోమల నివారణ చేయాలని డెంగ్యూ మలేరియా వంటి రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళా కారులు పాల కుర్తి శ్రీకాంత్ ,గంట .భిక్ష పతి, పల్లెల. రాము గద్దం ఉదయ్ పాక. ఉపేందర్, మాగి. శంకర్, కుందమల్ల. నాగలక్ష్మి ., గజ్జి. మంజుల ,సిరివంగి .రాధ, మల్లమ్మ

# హక్కుల సాధనకే రాజకీయ రణభేరి



## పార్టీలకతీతంగా ఐక్యంగా పోరాటాలు.

**కోదాడ, జులై 18, (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర జనాభాలో మూడు శాతంగా ఉన్న ఆర్యవైశ్యులను ఏ పార్టీ, ఏ ప్రభుత్వము సక్రమంగా పట్టించుకోవడంలేదని, హక్కులను హరించి వేస్తున్నదని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు కాసం సత్యనారాయణ గుప్తా విమర్శించారు. వైశ్యుల హక్కుల సాధన కోసం ఆగస్టు 3 న హైదరాబాదులో వైశ్య వికాస వేదిక నిర్వహించనున్న రాజకీయ రణభేరి కార్యక్రమం విజయవంతం కోసం శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాట్లా డారు. ప్రతి రాజకీయ పక్షము ఆర్యవైశ్యులను కూరలో కరివేపాకులా ఉపయోగించుకొని వదిలే స్తున్నారు తప్ప సముచిత స్థానాన్ని కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ, రాజకీ య కార్యకలాపాలకు చందాలు ఇవ్వడం వరకే ఆర్యవైశ్యులను పరిమితం చేశారన్నారు. వైశ్య జనాభా కంటే తక్కువ శాతంగా ఉన్న ఇతర సామాజిక వర్గాల వారికి పలు విధాల రాజకీయ అవకాశాలను కల్పిస్తున్నారని విమర్శించారు. దీనికి ప్రధాన కారణం ఆర్యవైశ్యులు డిమాండ్ చేసి పొందలేకపోవడమన్నారు . రాష్ట్ర జనాభాలో మూడు శాతంగాఉన్న ఆర్యవైశ్యులకు అదే దామా షాలో అన్ని రాజకీయ పక్షాలు సీట్లను కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యులు తమ వ్యాపారాలను నిర్వహించుకుంటూనే రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ పథకం లో జనాభా దామాషాలో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యులలో 15!! ఆర్థికంగా పరిపుష్టి కలిగిన వారు ఉంటే 85!! పేదవారేనన్నారు. ఒకప్పుడు ఏ వ్యాపారమైన ఆర్య వైశ్యులు మాత్రమే నిర్వహించే వారన్నారు. నేడు ప్రతి వ్యాపారంలో వైశ్యుల కంటే ఇతర సామాజిక వర్గాలే అధికంగా ఉన్నాం న్నారు. దీనికి కారణం రాజకీయ పార్టీ లేనన్నా రు. ఇప్పటికైనా ఆర్యవైశ్యులు తమ వ్యక్తిగత బేషజాలను వదిలివేసి పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉంటూ రాజకీయ పదవులను, స్థానా లను, నామినేటెడ్ పోస్టులను అడిగి తీసుకునే కంటే డిమాండ్ చేసి తీసుకునే స్థాయికి ఎదగాల న్నారు. వైశ్యుల హక్కులను కాపాడుకునేందుకు ఆగస్టు మూడవ తేదీన హైదరాబాదులో నిర్వహిం చనున్న వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు నాయ కులు బుక్క ఈశ్వరయ్య, దయాకర్, వంగవీటి శ్రీనివాసరావు, వెంపటి మధు, తెల్లాకుల వెంకటేశ్వర్లు ,పైడిమర్రి వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, కుక్కడపుబాబు, గుండా ప్రవీణ్, గారిని శ్రీధర్, నూనె నాగన్న, ఓరుగంటి కిట్టు, పందిరి సత్యనారాయణ, చెన్నకేశవరావు ,ఇమ్మడి రమేష్, సుధాకర్, జనార్దన్, పురుషోత్తం, శ్రీనివాసరావు ,సతీష్ వివిధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని విడుదల చేయాలి

**నడిగూడెం, జూలై 18, (ప్రభాతవార్త):** సాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. సాగర ప్రాజెక్టులో వానాకాలం పంటకు సరిపడా నీరు సమృద్ధిగా వచ్చిందని పైన ప్రాజెక్టులు నిండి కలకలలాడుతున్నాయని ,ఇప్పటికే నియోజకవర్గంలో సాగర్ ఆయకట్టు కింద వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేసేందుకు బావులు,బోర్లు ఆధారం వున్న రైతులు నార్లు పోసుకున్నారని,ఎండలు తీవ్రంగా ఉండడంతో ఎండిపోయే ప్రమాదం ఉందని దానికి తోడు భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం దాపురించిందన్నారు. ప్రాజెక్టులోనేటికి నీరు 559 అడుగులకు చేరిందని,మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.




# దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం. జూలై 18, (ప్రభాతవార్త):** నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో జూనియర్ లెక్చరర్ జువాలజీ పోస్టు ఖాళీగా ఉన్నందున తాత్కాలిక ప్రాతిపదికపై పనిచేసేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి తెలిపారు. ఎమ్మెస్సీ లో సంబంధిత సబ్జెక్ట ఉండి బిఇడి పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 22 లోపు దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో అందజేయాలని కోరారు. మహిళా అభ్యర్థులకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. వివరాలకు మొబైల్ నెంబర్ 9704550274 కు సంప్రదించాలని అన్నారు.

# షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలి

**నడిగూడెం, జూలై 18, (ప్రభాతవార్త):** రాష్ట్ర అసెంబ్లీ చట్టం చేసిన బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని బీసీ సంఘం నాయకులు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వము 2019లో అగ్రవర్ణాల పేదల కోసం 103 రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి పార్లమెంట్లో బిల్లు తెచ్చి రిజర్వేషన్ అమలు చేస్తున్న విధంగానే 2025లో కులగణన చేసి జనాభా ప్రకారం బీసీలకు 50!! విద్యా ఉద్యోగ చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలన్నారు. బీసీల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలుకు సదర్ బడ్జెట్ ఖర్చు చేయాలన్నారు.

# పెరిగిన విద్యుత్ వినియోగం

నడిగూడెం, జూలై 18, (ప్రభాతవార్త): వారం రోజులుగా ఎండ తీవ్రతతో విద్యుత్ వినియోగం పెరిగింది. ఒకవైపు తీవ్ర ఎండలతోపాటు ఉక్క పోత ఉంది. దీంతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటలకే తీవ్ర ఎండ ఉంటుంది. ఉక్క పోత తీవ్రంగా ఉండడంతో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు వాడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో విద్యుత్తు వినియోగము పెరిగింది. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో బోరు మోటార్ల వినియోగం కూడా పెరిగింది. జిల్లాలో గృహ విద్యుత్తు 4,51,501, వ్యవసాయ 1,54,270 కనెక్షన్లు ఉన్నాయి. గత సంవత్సరం జూలైలో వర్షాలు బాగా కురవడంతో విద్యుత్ వినియోగము తగ్గింది. ప్రస్తుతము ఎండలు తీవ్రంగా ఉండటంతో విద్యుత్ వినియోగము పెరుగుతుంది. గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లు పొందుతున్నవారు విద్యుత్ వినియోగం పెరగడంతో బిల్లులు చెల్లించక తప్పడం లేదు. వారం రోజులుగా వినియోగం యూనిట్ల సంఖ్య పెరుగుతూ పోతుంది. వర్షాలు కురిస్తేనే విద్యుత్ వినియోగ ము తగ్గే అవకాశం ఉంటుంది.

# మహిళల విద్యార్థుల రక్షణే షీ టీం లక్ష్యం

**మునగాల జూలై 18 (ప్రభాతవార్త)** మహిళల విద్యార్థుల రక్షణే షీ టీం లక్ష్యమని కోదాడ షీ టీం ఎస్సై మాధురి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆకుపాముల లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ జూనియర్ కళాశాల లో కోదాడ షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మహిళల పట్ల ప్రవర్తించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితులలో బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమింగ్ యాప్ ల మాయలో పడి తమ భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని సూచించారు. లోన్ యాప్ ల ఉచ్చు లో పడి తమ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు.యువత గంజాయి మత్తులో పడి, దానికి బానిస అయి తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని అన్నారు. మేసేజ్ ల రూపంలో గాని, అసభ్యకరమైన పదజాలంతో దూషించడం గానీ, ఫోన్ లు చేసి గాని, మహిళల ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడిన కఠినంగా శిక్షి ంచబడతారని తెలిపారు. షి టీమ్ సైబర్ నేరాలు షి టీమ్ ను సంప్రదించడం ఎలా అనే విషయం గురించి, అత్యవసర సమయాల్లో చేయవలసిన 100 డయల్ పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం షీ టీం సేవల పై వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభా రాణి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ అప్పారావు , షి టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఆర్ టియుటిఎస్ బలోపేతానికి కృషి చేయాలి

## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి

*.బీబీనగర్, జూలై 18 ప్రభాతవార్త:*

పిఆర్ టియుటిఎస్ బలోపేతానికి కృషి చేయాలని ఉపాధ్యాయు ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండమడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్ టియుటిఎస్ మండల అధ్యక్షుడు టీ కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు సకాలంలో జరుగుతాయని అన్నారు. సిపిఎస్ విధానం రద్దు కోసం పోరాడుతానని, పెండింగ్ బిల్స్ విడుదలకై అవసరమైతే ఎస్ టిఓల ముట్టడికి ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు



పిఆర్ టియుటిఎస్ లో సభ్యత్వం తీసుకుని సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు వీరారెడ్డి, మండల కార్యదర్శి మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ అవార్డు అందుకున్న సరస్వతి

*బీబీనగర్, జూలై 18 ప్రభాతవార్త*

మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న కైరంకొండ సరస్వతి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా జిల్లా స్థాయి మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) అవార్డు అందుకున్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్త్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో పని చేస్తున్న ఉత్తమ ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న వారికి అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా బీబీనగర్ మండలంలో సరస్వతి కి ఫిమేల్ విభాగంలో జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు




ను అందుకుంది. అవార్డును అందుకోవడం పట్ల పలువురు వైద్య సిబ్బందితో పాటు నాయకులు అభినందనలు తెలిపారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో అధ్యయనం

**జిల్లాలో పర్యటిస్తున్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సివిల్ సప్లై అధికారుల బృందం**

*భువనగిరి, జులై 18 ప్రభాతవార్త:*



తెలంగాణా రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉత్తమ ప్రమాణాలు అధ్యయనానికి, అమలు తీరును పరిశీలించడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆహార ,పౌర సరఫరా శాఖకు చెందిన ఉన్నత స్థాయి అధికారుల బృందం మూడు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చారు. ఈ బృందం తెలంగాణ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి వారి ప్రభుత్వానికి నివేదిక ద్వారా అందిస్తుంది.ఈ బృందానికి ప్రణబ్ బిస్వాస్, ప్రత్యేక కార్యదర్శి నాయకత్వం వహిస్తున్నారు. ఆయనతో పాటు సుప్రతిమ్ లోధ్, సీనియర్ టెక్నికల్ డైరెక్టర్ , సునయ్ కుమార్ గోస్వామి, సంయుక్త డైరెక్టర్ ,దేబమాల్య బసు, సంయుక్త డైరెక్టర్ బృందంలో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల లో అనుసరిస్తున్న కీలక వ్యవస్థలపై అవగాహన కొరకు ఈ పర్యటనను కొనసాగుతుంది.ఈ పర్యటనలో ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహణ, ధాన్యం సేకరణలో రాష్ట్రం అమలు చేస్తున్న విధానం, రవాణా వాహన లొకేషన్ ట్రాకింగ్ అమలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా వారు రాయగిరి లోని వినోద్ ట్రేడర్స్ మిల్లును సందర్శించి మిల్లింగ్ జరుగుతున్న తీరును , రికార్డ్ ల నిర్వహణ, ఆన్ లైన్ లో ధాన్యం నమోదు, బియ్యం సేకరణ వంటి అంశాలను పరిశీలించారు. ఈ అధ్యయన పర్యటన లో యాదాద్రి భువనగిరి జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ డి. హరి క్రిష్ణ , జిల్లా పౌరసరఫరాల అధికారి , యం. రోజా రాణి . రైస్ మిల్ యజమానులు, ఇతర పౌర సరఫరాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్ లో మ్యాథ్స్ ల్యాబ్ ప్రారంభించిన ఎంఈఓ జ్యోతి

*రామన్నపేట, జూలై 18 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ ను శుక్రవారం మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సందర్శించారు.పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యానందిచడంలో భాగంగా మ్యాథ్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేసినందుకు ఉపాధ్యాయులను అభినందించారు.విదార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అనంత రెడ్డి,నాగార్జున



స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు,ఎన్ ,ప్రిన్సిపాల్ రేణుక,ఉపాధ్యాయులు అక్రం,సంధ్య ,చందన, స్వప్న,మనీషా,జయ లక్ష్మి ్మ,విజయశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన నాయకుడు ప్రదీప్

*మోత్కూర్ జులై 18 ప్రభాతవార్త*

ప్రకాశం శర్మ గారి ఆశయంతో నేటి యువత ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు పిలుపు నిచ్చారు. శుక్రవారం ప్రకాశం శర్మ గారి 9 వ వర్ధంతి సభ మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో శాఖ కార్యదర్శి మాంద్ర చంద్రయ్య గారి అధ్యక్షతన జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... అధికారంలో ఉన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతం, మతోన్మాదం, పేరుతో లౌకిక వాదాన్ని దెబ్బతీస్తుందని, ప్రభుత్వ విదానాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ,అణచివేయాలని చూస్తుందని అన్నారు. రాజ్యాంగం కల్పించినప్రాథమిక హక్కులను రక్షి ంచుకునేందుకు కార్మికులు, కర్షకులు ప్రజలు పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారుసీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ మాట్లాడుతూ....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనాయని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారించక పోతే ప్రజల తిరుగు బాటు తప్పదని హెచ్చరించారుఈ కార్యక్రమంలోసీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, పార్టీ సీనియర్ నాయకులు రిటైడ్ ప్రిన్సిపాల్ నరహరి శర్మ గారు జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, ముత్యాలు అడ్డగూడూరు, మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్, దడిపల్లి ప్రభాకర్, పైళ్ళ యాదిరెడ్డి, చింతల కృష్ణరెడ్డి, పైళ్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## యువతలో సృజనాత్మక శక్తిని పెంపొందించాలి

*రామన్నపేట, జూలై 18 ప్రభాతవార్త*



సాహిత్య సదస్సులతో యువతలో సృజనాత్మక శక్తిని పెంపొందించాలని తెలుగు శాఖ అధ్యక్షులు, తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య సూచించారు. ఈనెల 20న తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించే యువకవి సమ్మేళనం, సాహిత్య సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు లతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యువ కవి సమ్మేళనం లో విజేతలైన డిగ్రీ, పీజీ విద్యార్థులకు బహుమతుల అందజేత, సన్మాన కార్యక్రమాలు ఉంటాయని, వివరాల కోసం 9848228004 సెల్ నెంబర్ కు సాంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జె. చిన్నబాబు, డాక్టర్ సిహెచ్. వెంకటేష్ గౌడ్ ,డాక్టర్ బి .కిషన్, డాక్టర్ ఎం. రవీందర్రావు ,డాక్టర్ ఆర్ .శ్రీనివాస్ ,తెలంగాణ సాహితి జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు గోపికృష్ణ ,సాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు వేముల సైదులు ,యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, తిరుమలేష్ జి .ప్రసాద్ జి .సాయి పాల్గొన్నారు

## చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రచ్చ యాదగిరి

*రామన్నపేట, జూలై 18 ప్రభాతవార్త*



చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ లోకి పట్టణానికి చెందిన పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి ని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా, బూరుగు వెంకటేశం ను రాష్ట్ర కమిటీ సలహా మండలి సభ్యులుగా నియమిస్తూ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నివేదికను రాష్ట్ర కమిటీకి అందజేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ వృత్తిదారులకు లేని విధంగా చేనేత వృత్తిదారులకే జియో టాగ్ విధానం అమలు చేయడం సరికాదని, చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ నెంబర్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వృత్తి పరిరక్షణతో పాటు పద్మశాలీయుల శ్రేయస్సు కోసం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. నియామకానికి కృషిచేసిన అధ్యక్షులు రాపోలు వీర మోహన్, ప్రధాన కార్యదర్శిమేండె రామకృష్ణ, కోశాధికారి జెల్ల రఘు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ, మండల పద్మశాలి సంఘం నాయకులు, వృత్తిదారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఏఎస్ఐ చేతివాటం..

### ...మందు బాబుల నుండి గ"మత్తు"గా వసూలు
### ..నడిరోడ్డుపైనే డ్రంక్ అండ్ డ్రైవ్ సెటిల్మెంట్లు
### ...కాసులు ఇస్తే కోర్టుకు వెళ్లక్కరలేదు
### ...ఎక్కడ విధులు నిర్వహించినా మారని ఏఎస్ఐ తీరు
### ...వార్త పత్రికకు గోడు వెళ్లబుచ్చుకున్న బాధితుడు

*చింతపల్లి,18జూలై,ప్రభాతవార్త:*




రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొంతమంది పోలీసులకు కాసులవర్షం కురిపిస్తున్నాయి.మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టబడితే చాలామంది కేసులేకుండా చూడాలంటూ పోలీసులను ప్రాధేయపడుతుంటారు. అవసరమైతే జరిమానా అక్కడే విధించేస్తే,చెల్లించిపోతామని వేడుకుంటారు.కేసు నమోదు చేస్తే స్టేషన్‌చుట్టూ ,కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుందని,భవిష్యత్తులో ఏదైనా సమస్య రావచ్చనే భావనతో ఎంతోకొంత అక్కడే చెల్లించేందుకు సిద్ధపడుతుంటారు.ఇలాంటివారి బలహీనత స్థానిక ఏఎస్ఐకి వరంగా మారింది. పైసలిస్తే చాలు పర్సెంటేజి వచ్చినా జరిమానా పడకుండా చూసుకుంటానని మందుబాబులకు మత్తుగా జోలి చెప్పి గ"మ్మత్తు"గా డబ్బులు వసూలు చేస్తున్నాడు.దిక్కుతోచని స్థితిలో కర్టు వరకు వెళ్లకుంటే అదే చాలని మందుబాబు ఆపద మొక్కుబడిగా ఏఎస్ఐ అడిగినంత సమర్పించుకుంటున్నారు. సరిగ్గా ఇలాంటి ఘటన ఈ నెల 16న వింజమూరుగేట్‌వద్ద ఏఎస్ఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహిస్తుండగా హైద్రాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి బ్రీత్ అనలైజర్‌కు దొరికిపోయాడు. అతని వద్దనుండి ఫోన్,కారు తాళాలు లాక్కొని కోర్టుకు వెళ్లాని,పోలీస్ స్టేషన్‌కు పద అని అతనిని భయభ్రాంతులకు గురిచేశాడు. ఏఎస్ఐ ఆ వ్యక్తిని కేసు కాకుండా ఉండాలంటే 10వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దిక్కుతోచని స్థితిలో ఆ వ్యక్తి అంత అమౌంట్ లేదని ప్రాధేయపడుతూ పదివేలు లేవని 5వేలు మాత్రమే సర్దుబాటు చేస్తానని వేడుకున్నాడు. కనికరించిన ఏఎస్ఐ,అతను చేసిన ప్రతిపాదనకు ఒప్పుకుని వెంటనే 5వేల రూపాయలు నగదుగా తీసుకున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా, మరుసటిరోజు హైద్రాబాద్‌కు చెందిన వ్యక్తికి ఏఎస్ఐ మరల ఫోన్‌చేసి మరో 5వేలు ఇవ్వాల్సిందేనని కోర్టులో ఫైన్ కట్టాలి, మళ్లీ లోక్ అదాలత్‌లో కేసు లేకుండా చేయాలని హుకూం జారీ చేశాడు. 5వేల రూపాయలతో కేస్ అయిపోతుందన్న అతనికి చివరికి నిరాశే మిగిలింది. దీంతో దిక్కుతోచని స్థితిలో అతని గోడును వార్తప్రతినిధికి వెళ్లబోసుకున్నాడు. ఇవేకాకుండా బయట పడని ఏఎస్ఐ వ్యవహారాలు ఎన్నో ఉన్నాయని ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.

స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులు,ప్రతివాదులతోపాటు పెద్దమనుషుల సమక్షంలో రాజీపడే విషయాలలో కూడా తలదూర్చి స్టేషన్‌ఖర్చుల నిమిత్తం అని డబ్బులు వసూలు చేస్తూ అందినంత దండుకుంటున్నాడు. పోలీస్ స్టేషన్‌కు స్టేషనరీ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నెలకు 25వేల రూపాయలు ఇస్తున్నా ,స్టేషన్ ఖర్చులు చెల్లిస్తున్నా వాటిని వినియోగించకుండా స్టేషన్ ఖర్చులకంటూ సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చూపించే కేసులు, కొన్నయితే ఫోన్‌లు లాక్కొని సెటిల్మెంటులు చేసుకునేవే చాలా ఉన్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏఎస్ఐ ఆగడాలు ఆగాలంటే, సామాన్యప్రజలకు రక్షణ ఉండాలంటే ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఏఎస్ఐపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. పోలీస్‌స్టేషన్‌లో జరిగే కొందరి అవినీతి చిట్టాలను పూర్తి సాక్ష్యాలతో మీ వార్తా శీర్షికలో రేపటి కథనంలో...



## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



*చండూరు,18జూలై,ప్రభాతవార్త:*

మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి పుట్టిరోజు వేడుకలను బిఆర్ఎస్‌పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్‌చేసి పార్టీ నాయకులకు పంపిణీ చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అభివృద్ధిప్రధాత జగదీశ్వర్‌రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ చండూరు మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, మున్సిపల్ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్,అధికార ప్రతినిధి బోడ్డు సతీష్‌గౌడ్, కౌన్సిలర్ కోడి వెంకన్న,యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్‌రావు,మాజీ మండలపార్టీ అధ్యక్షుడు పెద్దగోని వెంకన్నగౌడ్,జిల్లా నాయకులు ఎత్తపు మధుసూదన్‌రావు,తేలుకుంట్ల చంద్రశేఖర్,తేలుకుంట్ల జానయ్య,మాదగోని వెంకటేశం, నరేష్,దశరథ,స్వామి,ంామన్న,సువర్ణ, పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కిట్ల పంపిణి



*చండూరు రూరల్,18జూలై,ప్రభాతవార్త:*

మండలంలోగల పుల్లెంల గ్రామ కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ కిట్ల పంపిణిలోభాగంగా చండూరు ఎక్సైజ్ కార్యాలయంవద్ద ఎక్సైజ్ ఎస్ఐ కుర్మానాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లపై అవగాహన కల్పిస్తూ ,కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని,ఇకనుంచి కార్మికుడు చెట్టుపైనుండి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేయించిందని,కల్లుగీత కార్మికుల ప్రమాదనివారణకు భరోసా కాటమయ్య రక్షణ కిట్లఅని కొనియాడుతూ కాటమయ్య రక్షణకవచం పేరిట 6పరికరాలు ఉన్న కిట్లను గీతకార్మికులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం,మాజీ ఎంపిటిసి గంట సత్యం,అఖిలభారత గౌడసంఘం మండల అధ్యక్షుడు వడ్డగోని చంద్రశేఖర్‌గౌడ్,పుల్లెంల గౌడసంఘం అధ్యక్షుడు బోయపల్లి శంకరయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు గుండు కేశవులుగౌడ్,పాలకూరి యాదయ్యగౌడ్,మొగుదాల అంజయ్యగౌడ్,బోయపల్లి శంకరయ్యగౌడ్, నకిరేకంటి వెంకటయ్యగౌడ్,గీత కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## బొందుగులలో నాకాబంది....

### మూడు వాహనాలు సీజ్ చేసిన పోలీసులు

*రాజాపేట, జూలై 18 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని బొందుగుల గ్రామంలో శుక్రవారం రాచకొండ కమిషనరేట్ సిపి ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట సిఐ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నాకాబంది నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటు హెడ్ కానిస్టేబుల్ కొండ యాదయ్య,ప్రేమ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## భట్టికి స్వాగతం పలికిన నాయకులు

*కొండమల్లేపల్లి,18జూలై,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారంరోజున సాగార్జున సాగర్‌లో పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వెళుతున్నసందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,చింతపల్లి కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు గోవర్ధన్,నాయకులు పందుల వెంకటయ్యగౌడ్,కొర్ర నాగరాజు,మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,నీలం శ్రీనివాస్ యాదవ్,తదితరులు ఉన్నారు.




## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



*మునుగోడు జూలై 18 ప్రభాత వార్త*

మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గం శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మునుగోడు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగ్గిళ్ళ సతీష్, మండల నాయకులు మారగోని అంజయ్య, పరమేష్,పొలగొని సైదులు,యడవెల్లి సురేష్,మేకల శ్రీనివాస్ రెడ్డి, పూలే వెంకన్న, ఈద శరత్ బాబు, దోటి కరుణాకర్,పందుల నరసింహ, బండారు శ్రీనివాస్, పందుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షునిగా కృష్ణగౌడ్



*చింతపల్లి,18జూలై,ప్రభాతవార్త:*

మండల బిసి సంక్షేమ సంఘం యువజన ఉపాధ్యక్షునిగా వెంకటంపేట(తీదేడు) గ్రామానికి చెందిన మాదగోని కృష్ణగౌడ్ ఎన్నికయ్యారు. సామాజికవేత్త ,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. తన మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు కృష్ణగౌడ్‌కృతజ్ఞతలు తెలిపారు. అన్ని గ్రామాల్లో బిసి కమిటీ నిర్మాణం,బిసి సమస్యలపై బిసిలను చైతన్యం చేస్తూ అందరికీ వివరిస్తూ బిసిల అభ్యున్నతికోసం కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వరికుప్పల శ్రీను ఆర్మీ,పున్న వెంకటేష్ నేత, అప్పం వీరయ్య,గడ్డం భిక్షపతి,సురకారపు దశరథం రెడ్డి, కోటేశ్వర్ రావు, తూటుపల్లి శ్రీను,గండూరి లక్ష్మణ్,రసమల్ల నాగయ్య, పాల్గొన్నారు.

## జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*గట్టుప్పల్,18జూలై,ప్రభాతవార్త:*



ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి తోడ్పడిన,మాజీ మంత్రి గంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు గట్టుప్పల్‌లో శుక్రవారం అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గొరిపై సత్తయ్య మాట్లాడుతూ జగదీశ్‌రెడ్డి పదేళ్లపాటు మంత్రిపదవిలో ఉంటూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమైన భూమిక పోషించారని జిల్లాకు పలు అభివృద్ధి కార్యక్రమాలు సాధించారని ప్రశంసించారు.ఈవేడుకల్లో ముత్తిరెడ్డి,పున్న కిశోర్,చిలుకూరు ఆంజనేయులు, తిరందాసు ఆనంద్,పున్న ఆనంద్,కర్నాటి అబ్బయ్య,మెరుగు రమేష్, యాదయ్య, రాయల్ గౌడ్, జనార్ధన్,కట్ట స్వామి, పాల్గొన్నారు.

# మహిళ సాధికారతే ప్రభుత్వ ధ్యేయం..ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ .ప్రభాతవార్త .జూలై 18*

నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయ మందిరంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :కొత్తగా ఎన్నికైన సంఘాల నాయకులని కలుసు కు న్నందుకుసంతోషం..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటగా ఆలోచించిదే మహిళల గురించి.. కుటుంబాన్ని సక్రమంగా నిర్వహించేది మహిళలే మీ శక్తి చాలా గొప్పది.. గడిచిన 10 సంవత్సరాల్లో వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు, స్కూల్ కమిటి చెర్మన్ గా చేయలేదు.. సంఘంలో సభ్యతం ఉన్నవారికి 10 లక్షల ప్రమాద భీమా ఇస్తున్నాం...ఇందిరా గాంధీ లాంటి శక్తిగా మీకు రావాలి..!!జిల్లాలో మొదటగా బస్సులు కొనే మహిళ సంఘాలు గా నకిరేకల్ ఉండాలి.. స్థానిక ఎమ్మెల్యే గా నా సహయ సహకారాలు ఉంటాయి..ప్రతి మహిళాలను అభివృద్ధి బాటలో నడవాలనే మా



ధ్యేయం..ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి శేఖర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల. మాధవరెడ్డి స్థానిక మున్సిపాలిటీ చైర్మన్. రజిత. శ్రీనివాస్. .చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి భువనగిర్చి. జంగారెడ్డి నల్గొంచడ. శ్రవణ్ కుమార్ స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఎకరానికి సాగు నీటిని అందిస్తాం

నకిరేకల్ ఎమ్మెల్యే వేములవీరేశం





**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 18** శుక్రవారం నాడు కేతేపల్లి మండలంలోని మూసీ రిజర్వాయర్ నందు కూడి కాలువ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు నాట్లు వేసుకునేటప్పుడు సాగునీరు విడుదల చేయాలని నిర్ణయించాం, చివరి ఆయకట్టు వరకు నీరు విడుదల చేయాలని అధికారులకు ఆదేశించినం,2 సార్లు 60 వేల ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్టు,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తాం, నకిరేకల్ కేతేపల్లి మండలాల్లో ఉన్న కొన్ని గ్రామాలకు నీరు రావడంలేదు, తప్పకూడ నీరు అందిస్తాం, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, డిసి ఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, కేతపల్లి తహసిల్దార్ ఉదర గుడి రమాదేవి,మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య, మాజీ జెడ్పిటిసి జటంగి ముత్తమ్మ ,వెంకట్ వెంకట నర్సయ్య యాదవ్, మూసిప్రాజెక్ట్ అధికారులు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యోగ సుదర్శన క్రియ ద్వారా రోగ నిరోధక శక్తి పెంచుకోవచ్చు

*చిట్యాల, జులై 18, ప్రభాతవార్త*



యోగా, ప్రాణామాయం, ధ్యానం, సుదర్శన క్రియ వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిద్ర నాణ్యత కూడా పెరుగుతుందని శ్రీనివాసరావు గురుజీ అన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో స్థానిక ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన మెడిటేషన్, సుదర్శన క్రియ శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా తరగతికి హాజరైన వారికి పలు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోకల దేవదాస్, గంజి గోవర్ధన్, ఏళ్ల బయన్న, కోనేటి యాదగిరి, బూరుగు కృష్ణమూర్తి, మేడిశెట్టి ఉమాశంకర్, పొన్నం లక్ష్మయ్య, పోకల అశోక్, పోకల కర్ణాకర్, కందాటి కృష్ణారెడ్డి, కొంతం కృష్ణారెడ్డి, వనమా ప్రవీణ్, భోగా యాదగిరి, బొలుగూరి సైదులు, ఇమ్మడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టీల్ గ్లాసుల అందచేత

**చిట్యాల, జులై 18, ప్రభాతవార్త** స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల జూనియర్ అసిస్టెంట్ డి కుసుమ తన భర్త గుండా అరవింద్ జ్ఞాపకార్థం స్టీల్ గ్లాసులు, బిస్కెట్ ప్యాకెట్లను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి మాధవి, ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, ఏ పద్మజ, కోణం శ్రీనివాస్, ఏ కవిత, ఎన్ సైదులు, జె మంజుల, సిహెచ్ శంకర్, ఎండి సాదిక్, ఎం జానకి, ఎం సౌమ్య, ఎం తిరుమల తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ భాద్యతగా మొక్కలు నాటాలి

ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్. ప్రభాతవార్త. జూలై 18** వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం నాడు నకిరేకల్ పట్టణంలో మొక్కలు నాటిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు, మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యం అవుతుంది..,మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చెర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజూల మాధవ్ రెడ్డి, కమీషనర్, స్థానిక కౌన్సిలర్లు, బిక్షం రెడ్డి. రాచకొండ సునీల్ గౌడ్. లక్ష్మీనారాయణ గౌడ్. సైదులు గౌడ్.వీరు.బుద్ధం విజయ్ ప్రజపతినిదులుతదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, జూలై 18, ప్రభాతవార్త*



సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఊటుకూరి ఏడు కొండలు, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ నూక సైదులు యాదవ్, జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, చిట్యాల రాజిరెడ్డి, చింత నాగార్జున, ఊటుకూరి నాగేష్, తండు సోమయ్య, నిమ్మనగోటి శివ, గద్దపాటి యాదగిరి, నిమ్మనగోటి తెలంగాణ వెంకన్న, చింత దనరాజ్, ఆగమయ్య, కట్టా శంకర్, బాలు, యాదగిరి, సుధాకర్, క్రాంతి, నర్సింహ్మా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





# ఘనంగా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూలై 18, ప్రభాతవార్త*



మాజీ మంత్రి గుంతకల్ జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పోన్నం లక్ష్మయ్య గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కురెల్ల లింగస్వామి, కోనేటి ఎల్లయ్య, జిట్టా శేఖర్, ఆవుల ఆనంద్, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, కంభంపాటి నరసింహ, రామగిరి జనార్దన్ రావు, మదురి రవీందర్ రావు, కన్నయ్యచారి, కూనూరు శంకర్, రాములు, నారాయణరెడ్డి,పాల్గొన్నారు.

# స్టెయిన్ లేస్ స్టీల్ వాటర్ బాటిల్ ఉచితంగా పంపిణీ



**ప్రభాతవార్త నకిరేకల్ జూలై 19** నిరుపేద విద్యార్థులకు మేలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల ఆరోగ్యం కోసం నకిరేకల్ లయన్స్ సెంటినియర్ క్లబ్, దాతలుచేస్తున్న కృషి అభినందనీయమని నకిరేకల్ ఎంఈఓ మేక నాగయ్య అన్నారు, నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నకిరేకల్ లయన్స్ సెంటీనియల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రావిరాల రామనర్సయ్య నరసమ్మ స్మారకార్థం వారి కుమారుడు దాత రావిరాల అశోక్, కవిత దంపతులు స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిల్ లను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎంఈఓ ప్రారంభించి మాట్లాడారు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు దాతలు మరింతగా ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని ఈ పాఠశాలలను ఆదరించాలని ఎంఈఓ కోరారు. లయన్స్ క్లబ్ పాస్ట్ జోన్ చైర్మన్ రావిరాల అశోక్, చార్టర్ ప్రెసిడెంట్ యానాల రజనీకాంత్ రెడ్డి, సెంటినీయల్ క్లబ్ అధ్యక్షుడు కందాల ప్రేమ్ నాథ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుని కవిత, లయన్స్ క్లబ్ ప్రతినిధి బూత్కూరి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృష్ణయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**డిండి, జూలై 18, ప్రభాతవార్త,** డిండి మండలం తవక్లపూర్ గ్రామానికి చెందిన పొన్నగంటి కృష్ణయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓమిని ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా శుక్రవారం హైదరాబాద్ లోని ఓమిని హాస్పిటల్ లో కృష్ణయ్య ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ అలివేలు కృష్ణయ్య,తదితరులు ఉన్నారు.

# చేనేత భరోసా కార్మికుల అందరికీ ఇవ్వాలని జూలై 22,23,24 తేదీల్లో అన్ని కలెక్టరేట్ ల ముందు ధర్నాలు

**చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపు**



**నల్గొండ టౌన్ జూలై 18, ప్రభాతవార్త:** చేనేత భరోసా జియో ట్యాగ్ కలిగిన కార్మికుల అందరికీ ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని కోరుతూ జూలై 22, 23, 24 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ ల ముందు ధర్నాలు నిర్వహించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేనేత భరోసా పథకం ద్వారా జియో టాక్ వేసిన ప్రతి మగ్గానికి ఎలాంటి షరతులు లేకుండా చేనేత కార్మికుడికి అనుబంధ వృత్తుల కార్మికులకు చేనేత భరోసా పథకం అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జూలై 22, 23, 24 తేదీలలో అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని అది వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లక్షకు పైగా రుణాలు ఉన్న ప్రభుత్వం చేస్తానన్న లక్ష రూపాయలు వెంటనే మాఫీ చేయాలని అన్నారు. పవర్లూం కార్మికులకు రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత కేంద్రాలలో సబ్సిడీతో నూలు డిపోలు ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు అందించాలని కోరారు. చేనేత, పవర్లూం కార్మికులకు ఇండ్లు లేని పేదలకు 120 గజాల స్థలం కొనుగోలు చేసి హౌస్ కం వర్క్ షెడ్ నిర్మాణానికి కేంద్రం 10 లక్షలు, రాష్ట్రం 5లక్షలు ఇవ్వాలని కోరారు. ఇంటి జాగాలు కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. చేనేత కార్మికుల, సహకార సంఘాలలో ఉన్న వస్త్రాల నిలువలను ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు. 12 సంవత్సరాలుగా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో సహకార సంఘాలని నిర్వీర్యం అయి పోతున్నాయని దాని ద్వారా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, టెస్కోకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. చేనేత పవర్లూం పేద కార్మికులందరికీ అంత్యోదయ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం చేనేత, పవర్లూం కార్మికులకు 8 గంటల పని దినంలో కనీస వేతనం రూ. 26,000 అమలు జరిగే విధంగా చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం చేనేత, పవర్లూం కార్మికులందరూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించి ప్రభుత్వానికి కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలు పంపాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంజి నాగరాజు, దండెంపల్లి సత్తయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, నర్సింగ్ బట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్లా నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు సైదులు, కర్నాటి శ్రీరంగం, వనం గణేష్, ఏలే శ్రీనివాస్, గంజి రాజేష్, రాపోలు వెంకన్న, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# మల్లేష్ కుల దురహంకార హత్య - హంతకులను కఠినంగా శిక్షించాలి

**కులాంతర వివాహితలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్**

**కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**



**నల్గొండ టౌన్ జూలై 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కుల దురహంకార ఘటనలు పెరిగిపోతున్నాయని, గత ఒక ఏడాది కాలంలోనే 10 కుల దురహంకార హత్యలు జరిగాయని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్ రావుపేట గ్రామంలో నలుగురి మల్లేష్ (వయసు 26) అనే యువకుడు ప్రేమించిన యువతిని కాపురానికి తీసుకెళ్లేందుకు వచ్చిన సందర్భంలో, ఆ యువతికి చెందిన తండ్రి, బాబాయిలు కత్తులతో దాడి చేసి మల్లేష్‌ను హత్య చేసినట్టు తెలిపారు. మల్లేష్ తక్కువ కులానికి చెందినవాడు అన్నదే ఈ హత్యకు ప్రధాన కారణమని చెప్పారు. ఇది పూర్తిగా కుల దురహంకార హత్య అని ఖరారు చేశారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి చేసిన "కులాంతర వివాహిత రక్షణ చట్టం" వాగ్దానం ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై ఆ చట్టాన్ని తీసుకురావాలని, కులాల పేరుతో జరుగుతున్న హత్యలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. నలుగురి మల్లేష్ హత్యలో పాత్రదారులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని, హంతకులకు కఠిన శిక్షలు విధించాలని, కులాంతర వివాహితలకు ప్రత్యేక రక్షణ కల్పించే చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేజర్లు అయిన జంటల రక్షణ పోలీస్ శాఖ ఖచ్చితంగా కల్పించాలని ఇకపై రాష్ట్రంలో ఈ తరహా హత్యలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కులం, మతం, ప్రాంతం అనే అడ్డంకులు ప్రేమ, వివాహాల్లో ఉండకూడదని, రాజ్యాంగం అందించిన హక్కులకు భంగం కలిగించకూడదని అన్నారు. ప్రజాస్వామిక భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ మల్లేష్ హత్యను ఖండించాలని పిలుపునిచ్చారు.

# దాతల సహకారంలో విద్యార్థులకు బెల్ట్, షూల పంపిణీ



**కట్టంగూర్, జులై 18, ప్రభాతవార్త,** దాతల సహకారంతో పామనగుండ్ల పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డ్స్, బెల్ట్స్, షూస్, తెలుగు, ఇంగ్లీషు ప్రింటెడ్ నోట్ బుక్స్, క్లాస్మేట్ నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, క్రేయాన్స్, లాంగ్ స్కేల్స్, సింగిల్ పేరెంట్ ఉన్న ఇద్దరు పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ దాదాపు రూ.15వేల విలువైన వస్తువులను దాతలు అందిం చారు. కృట్టగూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, నకిరేకల్ వాస్తవ్యుడు కోటగిరి శ్రీను, నల్లగొండ వాస్తవ్యుడు మేరెడ్డి మధులకు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కృట్టగూరు మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు యం. శ్రీలత, ఏపిపిసి ఛైర్మన్ బి.అనిత, పిఆర్టియు టిఎస్ కృట్టగూరు మండల అధ్యక్షులు నిమ్మనగోటి వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. గిరిధరాచారి, ఉపాధ్యాయురాలు శ్రీమతి పి.కవిత, అంగన్వాడీ టీచర్ బి.మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జెపిజి జిల్లా విద్యాశాఖాధికారి తనిఖీలు



**కట్టంగూర్, జూలై 18, ప్రభాతవార్త,** ప్రభుత్వ పాఠశాలలో, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) లలో నిర్వహిస్తున్న గుణాత్మక విద్యా కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు తీరును తెలుసు కునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి శుక్రవారం కట్టంగూరు మండలం లోని పలు పాఠశాలను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. మండలంలోని కల్మేర ప్రాథమిక పాఠశాలను తొలుత సందర్శించారు. అక్కడ తరగతి గదిలోని విద్యార్థులతో గుణాత్మక విద్య అమలు విద్యార్థుల స్థాయిని తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయము సందర్శించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడారు . పాఠ్యాంశాలపై విద్యార్థినిలకు పలు ప్రశ్నలు అడిగారు పదోతరగతి విద్యార్థులు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా చదువుకొని పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు హితవు పలికారు. వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే ఆహార భోజన వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు డిఇఓ వెంట మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కేజీబీవీ ఎస్ఓ నీలాంబరి, ఎంపీపీఎస్ కల్మేర ప్రధానోపాధ్యాయులు నర్రాసరళాదేవి తదితరులు ఉన్నారు.

నల్లగొండ
వార్త

# బుద్ధవనంను సందర్శించిన ఉపముఖ్యమంత్రి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 18*





తెలంగాణ పర్యాటక శాఖ లో అత్యంత ప్రఖ్యాత కలిగిన నాగార్జున సాగర్ బుద్ధ వనము ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం సందర్శించారు. నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ఆయన నాగార్జునసాగర్ ను సందర్శించారు, అనంతరం బుద్ధవనం ను సందర్శించారు ఈ సందర్భంగా బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం ప్రాజెక్టు విశేషాలను ఉపముఖ్యమంత్రి కి తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బుద్ధవనం లోని బుద్ధ పరిశ్రమ అనంతరం ధ్యానం చేశారు. ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. అనంతరం బుద్ధ వనంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం ప్రాజక్ట్ విశేషాలతో కూడిన వీడియో చిత్రాన్ని ఉప ముఖ్యమంత్రి తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి వెంట స్థానిక నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ లో ఘనంగా జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



**దేవరకొండ, జులై 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండలో ఘనంగా నిర్వహించారు. జరిగిన ఈ జన్మదిన వేడుకలలో పార్టీ శ్రేణులు, జగదీశ్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జై జగదీష్ అన్న అంటూ నినాదాలు చేశారు. అనంతరం రవీంద్ర కుమార్ మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలకు ఆయన మరింత సేవలు చేయాలన్నారు. ప్రజలకు నిరంతర విద్యుత్ అందించడానికి విద్యుత్ శాఖ మంత్రిగా జగదీష్ రెడ్డి చేసిన కృషిని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు, తాగునీరు అందించడంలో ఆయన పాత్ర కొనియాడారు. ఈ కార్యక్రమంలో టివిఎన్ రెడ్డి, దసురు నాయక్, చింతపల్లి సుభాష్, గాజుల ఆంజనేయులు, అర్వపల్లి నరసింహ, మోహన్ కృష్ణ, అభిషేక్, ఉమేందర్, బొడ్డుపల్లి కృష్ణ, ఎర్ర యాదగిరి, రేపాని ఇద్దయ్య, చంద్రమోళి, జానీ బాబా, కడారి సైదులు, తులసి రామ్, రాములు, లక్ష్మణ్, మధు, బాలు, సతీష్, జానీ, ఏసోబు, వెంకట్ , గోవర్ధన్, ఉదయ్, సైదులు, ప్రశాంత్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# అందని ద్రాక్షలా సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలు..

## అనేక ఖాళీ పోస్టులతో 6 నెలలు జాడలేని డెంటల్ డాక్టర్

*ఆలేరు జూలై 18 (ప్రభాతవార్త*

నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం వసతులు అంతంత మాత్రం పోస్టుల భర్తీ లేకపోవడం కారణాలవల్ల వైద్య సేవలు ప్రజలకు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యాలు నెరవేరకుండా పోతున్నాయి. ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలు ఆధారపడిన ఆలేరు




సమావేశంలో సీఎం మంత్రుల సాక్షి గా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి చేస్తానని హామీ ఇచ్చి నెరవేర్చకపోవడం బాధాకరమని ప్రజలు







ఆసుపత్రి సేవలు అందించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఎక్స్రే ల్యాబ్ లో ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడం,కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షపాతి అని, ఆరోగ్యం కోసం వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు అందుబాటులో ఉండే ఆరోగ్యం అందాలనే లక్ష్యంతో 108 వాహనాన్ని సృష్టికర్త అయ్యారని, ప్రభుత్వాలు పాలకులు ప్రజా ప్రతినిధులు మారుతున్న పేదలకు ఆరోగ్యం అందకపోవడం చాలా బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్నికల వాపోతున్నారు. నియోజకవర్గం ప్రజలకు ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఐపీ పేషెంట్లు, గైనిక్ రోగులు , గైనిక్ ఓపి , రోజువారి ఔట్ పేషెంట్ , అత్యవసర సేవలు కెపాసిటీకి మించి వస్తుండడంతో చక్కటి వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో శక్తికి మించి వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు ఆస్పత్రికి వస్తున్న వారందరికీ సేవలు అందించలేకపోతున్నారు , జిల్లా వైద్య అధికారులు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిప్యూటీ సివిల్ సర్జన్ 4 ఉండాల్సి ఉండగా , సర్జన్ కేవలం ఒక్కరే ఉన్నారు, గైనకాలజిస్ట్, అనేస్తియ, ఆర్ ఎం ఓ, పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ 11 ఉండాల్సి ఉండగా , ఐదు స్థానాలు భర్తీ చేయాలని, ముఖ్యంగా చిన్నపిల్లల డాక్టర్, ఫోరెనిక్స్ మెడిసిన్, రేడియేషన్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, అందుబాటులో లేరని ఈ భర్తీ చేయాలని పట్టణ ప్రజలు బలంగా కోరుకుంటున్నారు

### సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్ ఇండెంట్... స్వప్న రాథోడ్..

సామాజిక ఆరోగ్య కేంద్రంలో సరిపోను సిబ్బంది లేక రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించలేకపోతున్నాం. హెచ్ డి ఎస్ ఫండ్స్ నేటి వరకు రాలేదు , మేల్ ఫిమేల్ ప్రత్యేక వార్డు లను ఏర్పాటు చేయాలి...

### ఆరోగ్య కేంద్రంలో సరైన సిబ్బందిని ఏర్పాటు చేయండి

**కుండే సంపత్ బి ఆర్ ఎస్ పట్టణ సెక్రటరీ**



జనరల్..నరిపోవునం సిబ్బంది లేక మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలో చేరి, పేద కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సరైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు.

# ఘనంగా ఉద్యమ నేత మాజీమంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

*హుజూర్ నగర్ టౌన్, జూలై 18, (ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ లో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వ రరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ ల ఆధ్వ ర్యంలో తెలంగాణ ఉద్యమ నేత, మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలోని లోని కనకదుర్గ దేవాలయంలో ఆయన పేరు మీద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అలాగే పాత బస్టాండ్ దగ్గర అమరవీరుల స్థూపం సెంటర్ లో జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన కేక్ కట్ చేసి జగదీష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉద్యమమే ఊపిరిగా పోరాడి కెసిఆర్ నేతృత్వంలో కొట్లాడి రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవ త్సరాలు విద్యుత్ శాఖ మంత్రిగా నాణ్యమైన 24 గంటలు రైతుల కు ఉచిత కరెంట్ అందించార న్నారు. యాదాద్రి పవర్ ప్లాంటు నిర్మాణం, ఉమ్మడి నల్లగొండ జిల్లాను యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల ఏర్పాటుతో మూడు జిల్లాల్లో మెడికల్ కళాశా ల ఏర్పాటు చేశారన్నారు. ఉమ్మడి



నల్లగొండ జిల్లా ప్రజల ను పట్టిపీడిస్తున్న ఫ్లోరిన్ నీరు లేకుండా చేసి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటి కి కృష్ణా జలాలను అందించిన గొప్ప నాయకుడు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రహదారులు, గురుకు లాలు కట్టించిన ఘనత జగదీ ష్ రెడ్డిదే అన్నారు. కాళేశ్వ రం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చే సి గోదావరి జలాలను తుంగ తుర్తి, సూర్యాపేట, కోదాడ నియో జకవర్గాల కు సాగునీరు అందిం చి జిల్లాలో రెండు లక్షల 50 వేల ఎకరాల కొత్త ఆయకట్టు ను సాగులోకి తెచ్చిన ఘనత ఆయ న కే దక్కిందన్నారు. 2023 లో బిఆర్ఎస్ అధికారం కోల్పోయి న సూర్యాపేట ఎమ్మెల్యేగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించి ఉమ్మడి జిల్లా పార్టీకి పెద్దదిక్కుగా నాయకుల ను కాపాడుకుంటూ, పార్టీ అభి వృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నా రు. రానున్న రోజుల్లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురా రోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కే.ఎల్.ఎన్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్య దర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, సారెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచులు అన్నెం శిరీష కొండారెడ్డి, గుజ్జుల సుజాత అంజిరెడ్డి, కీత జయమ్మ ధన మూర్తి, గల్లా సైదులు, అద్దంకి సైదీశ్వరరావు, షేక్ అలీ, పల్లె నాగిరెడ్డి, కామిశెట్టి వెంక టేశ్వర్లు రెక్కల శంబిరెడ్డి, రామి శెట్టి రాము, పారేపల్లి నరసింహ రావు సామల మట్టారెడ్డి, తోట బిక్షం, మల్లెపల్లి నరసింహారావు, కాసర్ల నాగేశ్వ రరావు, సాతులూరు వెంకటేశ్వ ర్లు, లక్క వెంకన్న పంగ నరసిం హారావు, చంద్రగిరి రాము, గిన్ రెడ్డి వెంకట్ రెడ్డి గురవయ్య, రవీందర్, తమ్మిశెట్టి జయరామ్, అల్వాల నరేష్, చంటి, వసంత్, కొలివి వీరయ్య సత్యనారాయణ, రాజ శేఖర్ వెంకటేష్, నాగరాజు, దుండిగల్ మల్లేష్, చామకూర అంజి, భాస్కర్, తురక నరసిం హారావు పల్లె సంతోష్ రెడ్డి, వినాయక రావు, భూతం గిరి, ఎస్కె సైదా, రాము, మహేష్ దుర్గ ప్రసా ద్ వేముల అఖిల్, సుందరయ్య భాస్కర్ రెడ్డి, కృష్ణమోహన్, గండు సైదులు మాడుగుల వరపరాం, నాగ రా జు, గోపి లోకేష్ బాబు దుగ్గి నరసింహా రావు, రాము, చద పంగు వెంకటే శ్వర్లు, సీతారాం రెడ్డి ఎండి ము జీబ్ రమేష్, సుధీర్ రెడ్డి, ఉద య్ భాస్కర్, ఆకుల పుల్లయ్య, సుందర్, దశరథ వంశీ, రత్నశ్రీ, రహీమా బేగం, పుష్ప, ఉష, ప్రతి కంఠం భారతి, జులకంటి రామ లక్ష్మమ్మ, లక్ష్మి నాగమణి, భవా ని తదితరులు పాల్గొన్నారు

## 23న దేవస్థానం భూముల కౌలుకు వేలం

**హుజూర్ నగర్ రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని లింగగిరి గ్రామము లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము ఆదీనంలో ఉన్న వ్యవసాయ భూమిని కౌలుకు ఇవ్వడానికి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గత నెల 18 న సర్వేనెంబరు 527 లోని 24 ఎకరాల్లో 5 బిట్లుగా విభజించి రెండు సంవత్సరాలు పాటు కౌలు చేసుకోవడాని కి వేలం నిర్వహించారు . దరు బిట్టు నెంబరు 1 లో ని 4 ఎకరాలకు పాట పాడి న పాటదారుడు సకాలములో వేలము షరతుల ప్రకారము డబ్బు చెల్లించనందున అతని వేలమును రద్దు చేసినట్లు పేర్కొన్నారు . తిరిగి ఈ నెల 23 న దేవాలయ వ్యవసాయ భూముల వద్ద దేవాదాయ శాఖ అధికా రుల సమక్షంలో ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు , ఆసక్తి ఉన్న రైతులు ధరావత్ చెల్లించి వేలం లో పాల్గొనాలని కోరారు .

## విద్యాపీఠం విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

*యాదగిరిగుట్ట, జూలై 18 (ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం సంస్కృత విద్యాపీఠం విద్యార్థులకు శుక్రవారం యాదగిరిగుట్టకు చెందిన కైరంపండ ఉషారాణి అనిల్ కుమార్ దంపతులు నోటు పుస్తకాలను అందజేశారు. 75 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేయగా ఈ కార్యక్రమంలో దేవస్థాన సంస్కృత విద్యాపీఠం ప్రధానోపాధ్యాయురాలు జానకమ్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పి సీఈవో సమీక్ష

*యాదగిరిగుట్ట, జూలై 18 (ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం జెడ్పి సీఈవో శోభారాణి మండల అధికారులు, ఈజీఎస్ సిబ్బందితో పలు అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, సూపర్ ఇండెంట్, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూనివర్సిటీ ప్రవేశాలకు నోటిఫికేషన్

*ఆలేరు జులై 18 (ప్రభాతవార్త*

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 202526 సంవత్స రానికి డిగ్రీ కోర్సుల ప్రవేశానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్ జె. రాజారామ్, కో ఆర్డినేటర్ ఎస్ .జ్యోతి లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆగస్టు 13 లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ సెకండ్ ఇయర్, థర్డ్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించడానికి ఆగస్టు 13 వరకు చివరి అవకాశం ఉందని తెలిపారు. మరింత సమాచారం కొరకు స్టడీ సెంటర్ ఇంచార్జీ కే. ఉపేంద్ర సెల్ నంబర్ 9550633401 ను సంప్రదించాలని కోరారు

## ఉపాధ్యాయుల ఆత్మగౌరవం పెంచేది పి ఆర్ టీ యు.



*ఆలేరు జులై 18 (ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల ఆత్మగౌరవం తెలిపేది, ఉపాధ్యాయ జీవోలు పిఆర్టియుతోనే సాధ్యమవుతుందని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో ఉపాధ్యాయ ఆర్థిక సహకార పరపతి సంఘం ఆత్మీయ సమ్మేళనం 250 నెలలు పూర్తి చేసుకున్న గా సందర్భంగా ఆలేరు నియోజకవర్గం స్థాయి లో పిఆర్టియు మండల అధ్యక్షులు మదానికి జోసెఫ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన 2024 25 ఎస్ఎస్సి విద్యార్థి ప్రతిబా పురస్కార ప్రధానోత్స వం కార్యక్రమం కు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బీఈడీ అరత కలిగి ఉన్న ఉపాధ్యాయులకు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు గా పదోన్నతి కల్పిస్తానని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయిస్తానని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పిఆర్సి అమలు, సొసైటీ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన మార్చాలని సమస్యల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో పి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్,గౌరవ అధ్యక్షులు వీరా రెడ్డి,పోరెడ్డి రంగయ్య,పుష్పక రాములు,తిరుపతి రెడ్డి, ఖాజా అలీ, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో గోమాత పూజ

*హుజూర్ నగర్ రూరల్ ,జూలై 18, (ప్రభాతవార్త*



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో శుక్రవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తం గా అర్చకులు జరిపించారు. గోపూజ సందర్భంగా దేవాలయంలో శ్రీ గోదా వేణుగోపాల భజన మండలి వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం, శీలం సైదులు, సత్యనారాయణ,కాశయ్య, గండు వెంకటేష్,తిరపయ్య, అనసూర్యమ్మ ,ఆలయ సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.

మిర్యాలగూడ. జూలై 18 ప్రభాతవార్త:



స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థిక, జీవనోపాదుల పెంపు, ఆర్థిక స్వావలంబ లక్ష్యంలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలు 2025 నియోజకవర్గస్థాయి సమావేశం శుక్రవారం పట్టణంలోని ఎస్పీ గార్డెన్ లో ఫంక్షన్హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు, సభ్యుల వ్యక్తిగత రుణ, ప్రమాద బీమా పథకాలను ప్రవేశపెట్టింద న్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చైతన్యవంతులై సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అక్షరాస్యత పెంపొందించుకోవాలన్నారు. క్రమం తప్పకుండా సంఘ సమావేశ ఏర్పాటు చేసుకొని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించే ప్రచార కర్తలుగా పనిచేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పెట్రోల్ బంకులు,ఆర్టీసీ బస్సుల నిర్వహణ తదితరములు ప్రభుత్వ ప్రోత్సాహంతో నిర్వహిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలలో 6 మండల మహిళా స మాఖ్య ల ఆధ్వర్యంలోని 202 గ్రామ సంఘాల పరిధిలో 41 29 స్వయం సహాయక సంఘాల లో 48 713 మంది సభ్యులు న్నారన్నారు. గత ఏడాది 22 47 మహిళా సంఘాలకు 122 కోట్ల బ్యాంకు రుణాలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 39 11 సంఘాలకు గాను 180 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాల లక్ష్యాన్ని నిర్దేశించగా 408 సంఘాలకు రూ 52.77 కోట్ల బ్యాంకు రుణాలు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యులకు అదనపు జీవనోపాధి కొరకు ఎంటర్ప్రైజెస్ కింద గత ఆర్థిక సంవత్సరం 2167 మంది సభ్యులకు 31.25 కోట్ల బ్యాంకు, స్త్రీ నిధి రుణాలను అందించినట్లు తెలిపారు. గత ఏడాది 1040 మంది సంఘ సభ్యులకు 11.5 4 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 166 సంఘాలకు రూ 2.31 కోట్ల రుణాలను స్త్రీ నిధి రుణాల రూపంలో అందించినట్లు తెలిపారు. నీటివ్ ద్వారా ఎరువుల షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు. కమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో భాగంగా నియోజకవర్గంలోని 139 ప్రభుత్వ పాఠశాలల్లో రూ 3.37 కోట్ల విలువ గల మౌలిక వసతుల కల్పన పనులు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులను కొట్టడం ద్వారా 75 సంఘాలకు రూ 17.18 లక్షల రూపాయల ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఓ శేఖర్ రెడ్డి. డిపిఎం లు సోమయ్య. ఎస్ రామలింగయ్య. ఏపీ డి శ్రావణ్ కుమార్. ఎంపిడిఓ లు శేషగిరి శర్మ. మాతంగి రమేష్. మిర్యాలగూడ ఎమ్మెస్ లు నవ్య.జ్యోతి. మండలాల సమైక్య అధ్యక్షురాలు అపర్ణ. నాగమణి. నాగమ్మ. సావిత్రమ్మ. మిర్యాలగూడ నియోజకవర్గ ఏపీఎంలు జి కృష్ణమూర్తి. రూప్సి. దిలీప్ కుమార్. శేషన్న. నిజాముద్దీన్. చంద్రశేఖర్. సీసీలు హైమావతి. నాగేంద్రమ్మ.రాజేష్. అన్నపూర్ణ.పిచ్చమ్మ. అకౌంటెంట్ రాణి.శైలజ. సైదమ్మ. సురేందర్ రెడ్డి.గోపి రమణా.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారుమళ్లు ఎండుతున్నాయి.. నీళ్లు ఇవ్వండి.

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల వానాకాలం సాగుకు అవసరమైన నారుమళ్ల నీళ్లు లేక ఎండుతున్నాయని, వాటిని కాపాడేందుకు వెంటనే సాగర్ నీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొప్పు వెంకన్న అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయనమాట్లాడుతూ సాగర్ ఆయకట్టు ప్రాంతంలో వానాకాలం సాగుకు అవసరమైన నారుమళ్లను పోసిన రైతులకు ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు తోడు తీవ్రమైన ఎండల వల్ల నారుమళ్ళు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం కృష్ణా పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ కు వరద వస్తున్నందున నారుమళ్ళను కాపాడేందుకు వెంటనే సాగర్ నీటిని విడుదల చేయాలని కోరారు. ఎడమ కాలువ క్రింద ఉన్న ఎత్తిపోతల పథకాల నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలని, వాటికి అవసరమైన మరమ్మతులు చేయించాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రజా పోరాటాలు చేస్తామన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ. జూలై 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి నల్లగొండ అభివృద్ధి ప్రదాత, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మిర్యాలగూడ బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో భారీ కేక్ కోసి నాయకులు కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, ట్రైకా మాజీ చైర్మన్ రాంచందర్ నాయక్, మిర్యాలగూడ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్దార్థ, నారాయణ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యడవల్లి శ్రీనివాస రెడ్డి, చిట్టిబాబు నాయక్, నాగార్జున చారి, బిక్షం గౌడ్. గంగుల బిక్షం యాదవ్. చిన్నా తదితరులు పాల్గొన్నారు.



## నాసా కాంటెస్ట్ లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ. జూలై 18 ప్రభాతవార్త



నాసా కాంటెస్ట్ లో మిర్యాలగూడ చైతన్య పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించినట్లు ఏ జీ ఎం సుజిత శుక్రవారం తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను సంస్థ చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య, వెంకట్, ఉపేందర్. సోమయ్య. గౌతం తదితరులు అభినందనలు తెలిపారు

## విష జ్వరాలు ప్రబలే ప్రమాద నివారణ చర్యలు చేపట్టండి

మిర్యాలగూడ. జూలై 18 ప్రభాతవార్త:

ప్రస్తుత వానాకాలం సీజన్ లో పట్టణంలోని అత్యంత రద్దీగల ప్రాంతమైన 47 వ వార్డులోని ఇస్లాంపుర వీధులలో అత్యధికంగా పందులు సంచరిస్తున్నందున వాటి నివారణకు చర్యలు చేపట్టాలని వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ అబ్దుల్ అలీమ్ అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలోగల డాక్టర్స్ కాలనీ, పండ్ల మార్కెట్, రిజిస్ట్రేషన్ ఆఫీస్, విద్యాసంస్థలతో నిత్యం రద్దీ గా ఉంటే ఈ ప్రాంతంలో పందులతోపాటు దోమలు అధికంగా ఉన్నాయని, వాటి నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రజారోగ్య ప్రాధాన్య త అంశంగా పరిగణించి వాటి నివారణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

## సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి మెరుగైన సేవలు అందించాలి.

సూర్యాపేట జూలై 18 ప్రభాతవార్త

సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట పట్టణం లోని ఎస్ సి వసతి గృహాలు బి 2,సి లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హాస్టల్ లోని స్టోర్ రూమ్ లోని వంట సామాగ్రి పరిశీలించారు. మంచిగా వసతులున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. తదుపరి విద్యార్థులకి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ శ్రీధర్,హాస్టల్ వార్డెన్ లు నాగరాజు, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## కొండమడుగు మెట్టు వద్ద నాకాబంది



బీబీనగర్, జులై 18 ప్రభాతవార్త

:యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని కొండమడుగు మెట్టు కూడలి వద్ద శుక్రవారం సాయంత్రం భువనగిరి ఏసిపి రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో బీబీనగర్ సీఐ ఎం ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఆకస్మిక నాకాబందీ నిర్వహించారు. వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి వాహనాలను క్షుణంగా తనిఖీ చేసిన పిదప వాహనాలను పంపించారు.

## ఘనంగా జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

. త్రిపురారం. ప్రభాతవార్త:



మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో బారాస మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం నుండి స్వరాష్ట్ర సోదరులు ప్రత్యేక భూమిక పోషించి కెసిఆర్ కు జిల్లాలోనే అండదండగా నిలిచి పదేళ్ల మంత్రిగా పనిచేస్తున్న జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు,దస్తగిరి, సుధాకర్ రెడ్డి,జంగిలి శ్రీనివాస్ యాదవ్, నగిరి వెంకన్న, నగిరి శ్రీనివాస్, యాదయ్య, శేఖర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి.

త్రిపురారం. ప్రభాతవార్త: 15

ఏళ్ల నిండి మధ్యలో బడి మానివేసిన బాలబాలికల నుండి ఎవరైనా సార్వత్రిక పాఠశాలలో చేరి సార్వత్రిక విద్యను సభ్యులుగా చేసుకోవాలని మండల విద్యాధికారి రమావత్ ర వినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ను ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాన్ని ఉపయోగించుకొని ఇంటి వద్దనే ఉండి పరీక్షలు రాసుకొని రెగ్యులర్ ఇంటర్, వృత్తివిద్య, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశం పొందవచ్చన్నారు. ఓపెన్ స్కూల్లో చేరే విద్యార్థులు ఈనెల 31 వరకు నిర్ణిత రుసుము చెల్లించి ప్రవేశం తీసుకోవాల్సి ఉందిగా కోరారు. అదేవిధంగా త్రిపురారం,చెన్నాయి పాలెం పాఠశాలల్లో కూడా ఈ అవకాశం ఉన్నందున అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సమన్వయకర్త కే. మధుసూదన్, ఉపాధ్యాయులు ఆషారాణి, లక్ష్మయ్య, మల్లారెడ్డి, రామారావు, దయాకర్ మోతీలాల్, జ్యోతి, రాములు తదితరులున్నారు.



# ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంచాలి

హుజూర్‌నగర్‌టౌన్ జులై 18 ప్రభాతవార్త

వైద్యాధికారులు, డాక్టర్లు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ ఆస్పత్రులలో గర్భిణీలను చేర్పించి సాధారణ ప్రసవాలు జరిగే లా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులతో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ప్రభుత్వ ఆస్పత్రులలో అనేక వైద్యసేవలు అందిస్తుందని, గ్రామీణ ప్రాం త ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



వర్షాకాలం అనేక ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందించాలని కోరారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వ హిస్తే చర్యలుంటాయని తెలిపారు. అనంతరం ఫణిగిరిగట్టు మోడల్ కాలనీ సింగిల్ బెడ్‌రూం నిర్మాణ పనులను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలు నాటించాలని కాంట్రాక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంవో డా క్టర్ రవికుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, గైనకాలజిస్ట్ సింధు, జనరల్ సర్జన్లు వెంకటాద్రి, నవీన్ కుమార్, డాక్టర్ సంతోష్, హౌసింగ్ డీఈ సిద్దార్థ, డిప్యూటీ ఈఈ జంగయ్య, ఏఈ సాయిరాం, వర్క్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదీశ్ రెడ్డి జన్మదిన సంబరాలు



నేరేడుచర్ల జులై 18 ప్రభాతవార్త

సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన సంబరాలను శుక్రవారం నేరేడుచర్ల లో బీఆర్‌ఎస్ పట్టణ, మండల పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు. పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడుఅరిబండి సురేష్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీలు చెన్నబోయిన సైదులు, లకుమళ్ల జ్యోతిబిక్షం, మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, మండల.పట్టణ ప్రధాన కార్యదర్శులు యల్లబోయిన లింగయ్య, చిత్తలూరి సైదులు, మాజీ సహకార సంఘం అనంతు శ్రీను, మాజీ సర్పంచ్ నాగరాజు, బి ఆర్‌ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్, ఇనుపాల పిచ్చిరెడ్డి, ఇంజమూరి రాజేష్, బొడ్డుపల్లి సుందరయ్య, మర్రు శ్రీనివాసరావు, సఫావత్ శీను నాయక్ దొండపాటి బిక్కారెడ్డి, ఇంజమూరి రాములు, కర్నం నర్సయ్య, ఇంజమూరి రాజేష్, లకుమల్ల రవీందర్, భరత్, రాంరెడ్డి మాతంగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి కావేరికి సైకిల్, 5వేల నగదు బహుకరణ

నేరేడుచర్ల జులై 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన పిల్లలమర్రి కావేరికి గురువారం మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా బీఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్ సైకిల్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుఅరిబండి సురేశ్ బాబు 5వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావేరి తండ్రి, సోదరుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిత్యం నడుచుకుంటూ వెళుతున్న విషయం తెలుసుకొని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదినం సందర్భంగా సైకిల్, నగదును బహుకరించినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ సర్పంచ్ నాగరాజు, మండల పార్టీప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య, ముస్లీం మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ హుస్సేన్, మహిళా నాయకురాలు ఖైరాబీ, పెద్దపంగ ఉపేందర్, సుదర్శన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## 100 రోజుల ప్రణాళికలో పిచ్చి మొక్కల తొలగింపు

నేరేడుచర్ల జులై 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 47వ శుక్రవారం మురుగు కాలువల లో పూడికలు తీసి పిచ్చి మొక్కలను తొలగించారు ,పురపాలక సంఘం పరిధిలోని పోస్టాఫీస్ రోడ్ ఏరియా యందు డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారుల సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, పోస్టాఫీస్ రోడ్ ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించారు, పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘాలసభ్యులు,ప్రజలు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నేరేడుచర్లజులై 18 ప్రభాతవార్త



ప్రస్తుత వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి నారాయణరెడ్డి సూచించారు, ఆయన శుక్రవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన నేరేడుచర్ల పాలకీడు మండలాల కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు నిత్యం చేపట్టడంతో పాటు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని, గ్రామ పంచాయతీ రికార్డులను అప్డేట్ చేయాలని, విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, నిత్యం డ్రైనేజీలను శుభ్రం చేయాలని, వీధుల్లో చెత్తాచేదారం లేకుండా శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, ఎంపీవోలు హరిసింగ్, వీరయ్య, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



హుజూర్ నగర్ టౌన్, జులై 18, ప్రభాతవార్త :

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో శుక్రవారం చింతల పాలెం మండలం గుడిమల్కా పురం గ్రామానికి చెందిన పలువురు బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో దోర్నల కృష్ణారెడ్డి, సీతారామి రెడ్డి, చిలకల రోషిరెడ్డి, జగన్మో హన్ రెడ్డి, పెద్దిరెడ్డి, జానయ్య, షేక్ పీరా, గురునాథం, వెంకట సైదులు, అబ్బుల్, శ్రీనివాసరెడ్డి, గాంధీ, వెంకటరెడ్డి, చిన్న స్వామి రెడ్డి, సుబ్బారెడ్డి, గోపి, రాజనాల శ్రీను, నరసింహారావు, శివ నాగిరె డ్డి, కారంగుల కొండ, కణితి ప్రభా కర్లు ఉండగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ వేములూరి రంగాచారి, గోపిరెడ్డి నాగార్జున రెడ్డి, మల్లెల కొండారెడ్డి, మార్తాల బాల్ రెడ్డి, కోటియా, ప్రసాద్, షబ్బీర్, హుస్సేన్, బాలు, సైదా, గండరపు రాములు పాల్గొన్నారు

## నేడు ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

గరిడేపల్లి, జులై 18, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సరోజ తెలిపారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులపై 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని వారం రోజులుగా నిర్వహించారని తెలిపారు. వారం రోజులుగా నిర్వహించిన తనిఖీకి సంబంధించిన నివేదికను ప్రజా వేదిక సమావేశంలో ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి అన్ని గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు ప్రజలు కావాలని ఆమె కోరారు.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్లచెరువు జులై 18 ప్రభాతవార్త



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరం స్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేం చేసియున్న శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం సామూహిక సహస్రనామ కుంకుమార్చన లు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు,పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా లలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసా దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమా రాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## సంక్షేమ పథకాల అమలు పట్ల శ్రద్ధ చూపాలి



మేళ్లచెరువు జులై 18 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండలస్థాయి అన్ని శాఖల అధికారుల సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకుల అధికారి సురావచల పద్మ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని,గ్రామాలలో అర్హులందరికీ సక్రమంగా పథకాలు అందాలని, గ్రామాల అభివృద్ధి, వన మహోత్సవం, గ్రామాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అన్ని శాఖల అధికా రులతో ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల అమలు గురించి, అభివృద్ధి కార్యక్రమాల గురించి, మండల, ప్రజా సమస్యల గురించి, రాబోయే స్థానిక సంస్థ ల ఎన్నికల ఏర్పాట్ల గురించి ఇంకా అనేక విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి, ఎంపిడివో ఖాజ అజ్జర్‌అలీ,క స్నెకంటి శైలజ, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, రామిశెట్టి శ్రీనివాస్, జాకోత్ పద్మ, రచ్చ వెంకటేశ్వర్‌రెడ్డి, చింతలచెరువు గోపి, పలికంటి నరేష్, ఎలిశాల సతీష్, డాక్టర్ సీతామహాలక్ష్మి, శైలజ, దేవిశెట్టి రమణ, హబీబున్నీసా, మాధవనాయుడు, గోపిశెట్టి చంద్రకళ, మహ్మద్ అబ్దుల్ సుభానీ, షేక్ అబ్దుల్‌రహమాన్, భూక్యా వినయ్, కృపాకర్‌మూర్తి, ఆకాశపు పవన్‌కుమార్, మోషిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, రషీద్, రామకృష్ణ, సునిత, వెంకటేశ్వర్లు, శ్యాంకుమా ర్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రామాపురంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ



మేళ్లచెరువు జులై 18 ప్రభాతవార్త

మండలంలోని రామాపురంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. శ్రద్ధగా నాటాలని, పెంచాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దొంతగాని శ్యాంకుమార్, వీరయ్య, వెంకయ్య, కాశీనాధం, జ్యోతి, రమణ, ఏసమ్మ, ఈశ్వరమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.

# గురుకులంలో ఫోన్ మిత్ర అమలుతో అనేక సమస్యల పరిష్కారం

రాజాపేట, జూలై 18 ప్రభాతవార్త

రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టిన ఫోన్ మిత్ర కార్యక్రమంతో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయి. గత నెల 15వ, తేదీన విద్యాలయంలో ఫోన్ మిత్రులకు సంబంధించిన ఆరు ఫోన్లను ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు తమ కుటుంబ సభ్యునితో నిత్యం ఫోన్లో మాట్లాడుకునే అవకాశం కలిగింది.ఖఖఫోన్ మిత్రఖఖ.. అనేది తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రారంభించిన ఒక ప్రత్యేక కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా గురుకుల పాఠశాలల్లో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో మాట్లాడటానికి వీలుగా ఫోన్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఫలితంగా డ్రాప్ అవుట్ లు లేకపోవడం తల్లిదండ్రుల ద్వారా సూచనలు సలహాలు లభించడం జరుగుతుంది. ఫోన్ మిత్ర వల్ల ప్రయోజనం:ఈ కార్యక్రమం ముఖ్యంగా ఇంటి నుండి దూరంగా ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు, ప్రతిరోజు తమ తల్లిదండ్రులతో ఒక్కో విద్యార్థి ఆరు నిమిషాల చొప్పున మాట్లాడటానికి ఎంతో ఉపయోగపడుత ుంది.ఖఫోన్ మిత్రఖ ఎలా పని చేస్తుంది:..విద్యార్థులు తమ గురుకుల



పాఠశాలల్లో, కళాశాలలో ఏర్పాటు చేసిన ఫోన్ల ద్వారా టోల్‌ఫ్రీ నంబర్ కాల్ చేసి తాము కుటుంబ సభ్యులతో మాట్లాడవచ్చు. నలుగురు విద్యార్థులు ఒక కాలింగ్ కార్డ్ పంచుకుంటారు,దీని ద్వారా తల్లిదండ్రులు, సంరక్షకుల ముందస్తుగా నమోదు చేసుకున్న నంబర్లకు ప్రతిరోజు ఆరు నిమిషాలు పరిమిత కాల్ చేసుకోవచ్చు.ఈ కార్డులలోని ఐదవ నంబర్ విద్యార్థులు తమ ఫిర్యాదులు, సూచనలను నమోదు చేసుకోవడానికి లేదా సహాయం కోరడానికి ఆధారిత నంబర్ ఉంటుంది.ఈ సందేశం సంబంధిత అధికారానికి, సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ కు హెచ్చరికగా పంపబడుతుంది.టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ కార్యదర్శి అలుగు వర్షిణీ మాట్లాడుతూ ా చాలా మంది విద్యార్థులు,మొదటిసారిగా ఇంటి నుండి దూరంగా గురుకులాలలో ఇంటి బెంగతో బాధపడుతున్నారు. ఫోన్ మిత్రతో,విద్యార్థులు ఇప్పుడు అవసరం అనిపించినప్పుడల్లా వారి తల్లిదండ్రులతో మాట్లాడగలరు. ఇది కేవలం సాంకేతికత గురించి మాత్రమే కాదు, సంబంధాలను పునరుద్ధరించడం,కరుణ యువ హృదయాలను శాంతపరచడం గురించి,ఇది మానసిక భద్రతా వలయాన్ని సృష్టిస్తుంది. ఖఖతెలిపారు...

గురుకుల ప్రిన్సిపల్ సుధాకర్ : ఈ ఫోన్ మిత్ర కార్యక్రమం వల్ల విద్యార్థులు తమ తల్లిదండ్రులతో ప్రతిరోజు ఒక్కొక్క విద్యార్థి ఆరు నిమిషాలు చొప్పున మాట్లాడడం జరుగుతుంది. దీనివల్ల విద్యార్థులను మానసిక ఒత్తిడి, తల్లిదండ్రుల మీద బెంగ లేకుండా స్వేచ్ఛగా చదువుకోవడానికి ఫోన్ మిత్ర చాలా ఉపయోగపడుతుంది అని రాజపేట గురుకుల ప్రిన్సిపల్ పి.సుధాకర్ తెలిపారు. తల్లిదండ్రుల నుంచి అవసరమైన సలహాలు సూచనలు పొందడం జరుగుతుందని ప్రస్తుతం రాజాపేట లో పదవ తరగతి వరకు 4 ఫోన్లు ఇంటర్మీడియట్ వారికి రెండు ఫోన్లు మొత్తం ఆరు బాక్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫోన్ మిత్ర సత్ఫలితాలను ఇస్తున్నాయని ప్రిన్సిపల్ చెప్పారు.

# 50 బస్తాల సిమెంటు ఇస్తా...గృహప్రవేశానికి వచ్చి పట్టు బట్టలు పెడతా.....

**ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలితో ఐలయ్య.**

రాజాపేట, జూలై 18 ప్రభాతవార్త

50 బస్తాల సిమెంటు ఇస్తా, గృహప్రవేశానికి వచ్చి పట్టుబట్టలు పెట్టి సత్కరిస్తా అంటూ ప్రభుత్వ బీర్ల ఐలయ్య జాల గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు మొగిలి రాజమ్మతో మాట్లాడిన సంభాషణ అందరికీ ఆనందాన్ని, ఆనందభాష్పాలను తెప్పించాయి. ఈనెల 16వ, తేదీన రాజపేట మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిపిన బీర్ల ఐలయ్య ఆయా గ్రామాలలోని ప్రజలతో మమేకమై కుటుంబ సభ్యుల లాగా, బంధువుల లాగా చిరునవ్వుతో మందలిస్తూ దగ్గరకు తీసుకొని మాట్లాడిన తీరు ప్రజలందరినీ సంతోషానికి



గురిచేసాయి. అందులో భాగంగా జాల గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు మొగిలి రాజమ్మ ఇంటి దగ్గరకు వెళ్లిన బీర్ల ఐలయ్య పరిస్థితిని చూసి ఒక్కసారిగా చలించిపోయారు. వివరాలను మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి ద్వారా అడిగి తెలుసుకున్నారు. పొట్ట చేత పట్టుకొని హైదరాబాద్ కు వెళ్లి తిరిగి స్వగ్రామమైన జాలకు వచ్చిన రాజమ్మ మహేందర్ దంపతులు పొట్ట కోటి కోసం కూలి పనులు చేసుకుంటున్నారు. కూలిన పెంకుటింట్లో ఇద్దరు కొడుకులతో జీవనం కొనసాగిస్తున్న వారి పరిస్థితిని చూసినవారు ఎవరైనా అయ్యో పాపం అంటున్నారు. రాజమ్మ పక్షవాతంతో అవస్థలు పడుతున్నారు. పరిస్థితుల పట్ల స్పందించిన బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 50 బస్తాల సిమెంటు ఇస్తానని, గృహప్రవేశానికి వచ్చి పట్టుబట్టలు పెట్టి సత్కరిస్తానని చెప్పడంతో అక్కడున్న వారంతా చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఇట్టి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా బీర్ల ఐలయ్య నిర్ణయం, స్పందించిన తీరును అభినందిస్తున్నారు.

## జగదీశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

యాదగిరిగుట్ట, జూలై 18 ప్రభాతవార్త



సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాదులోని తన నివాస గృహంలో కలిసిన పలువురు ఆలేరు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి తదితరులు జగదీశ్వర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజలి సేవ ఉత్సవం

యాదగిరిగుట్ట, జులై 18 ప్రభాత వార్త



యాదగిరిగుట్ట శ్రీ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవ నిర్వహించారు. ఆలయ ఈవో కమిషనర్ వెంకట్రావు ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ తిరు వీధిలో ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అనంతరం . యాదగిరిగుట్ట దేవస్థానానికి వివిధ కైంకార్యాల ద్వారా 11, 05,0 81 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు చెప్పారు.

# చట్టాలు మారినా రైతుల సమస్యలు పరిష్కారం కాలేదు

రాజపేట, జూలై 18 ప్రభాతవార్త

ప్రభుత్వాలు చట్టాలు మారుతున్నా, అధికారులు మారుతున్నా క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలకు మాత్రం పరిష్కారం లభించడం లేదని బూరుగు రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. ధరణి వచ్చినప్పటినుండి చల్లూరు రెవెన్యూలో 425,426 సర్వే నెంబర్లలో అదనపు స్థలం ఉందని, ఆ నెంబర్లను హోల్డ్ లో ఉంచడం జరిగిందన్నారు. ఆ నెంబర్లలో ఉన్న రైతులు అంద రూ గత ఐదు ఆరు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులకు గురి కావడం జరుగుత ుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులు భూమి క్రయవిక్రయాలకు ఆటంకం ఏర్పడుతుందని, వ్యయప్రాయాసాలకు గురి కావడం జరుగు తుందని ఇప్పటికైనా ఈ సమస్యను ఉన్నతాధికారులు దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరారు. ఈ సమస్య పై తాసిల్దార్ ఆర్ ఐ లని సంప్రదించినప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించడం లేదని గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులో కూడా అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని భూ భారతి లో కూడా అనేక సమస్యల కు పరిష్కారం లభించడం లేదన్నారు.




## నమిలలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

రాజాపేట, జూలై 18 ప్రభాతవార్త



నమిల గ్రామంలో వెటర్నరీ, పశుసంవర్ధక శాఖ, సత్యసాయి సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఉచితంగా ఏర్పాటు చేసారు. పశువులను ఆవులను గేదెలను పరీక్ష చేసి వాటి సంబంధించిన యాంటీ బయటిక్స్ మినరల్ మిక్చర్ నట్టల నివారణ మందు లివర్ టానిక్ లు అందజేశారు. 58 పశువులకు గర్భకోశ పరీక్షలు చేసి మెడిసిన్స్ ఆంటిబయిటిక్స్,లివర్ టానిక్స్, నట్టల నివారణ మందులు ఇచ్చారు. గొర్రెల, మేకల పెంపకదారులకు లివర్ టానిక్ మందులు 1235 గొర్రెలకు మేకలకు తాగించారు. జిల్లా పశు వైద్య పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎన్. మోతీలాల్ మాట్లాడుతూ రైతు సోదరులందరూ తమ ఆవులను, గేదెలను ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకొని గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సత్యసాయి సేవా సంస్థ పశువైద్యాధికారి డాక్టర్ పున్నయ్య, భువనగిరి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కే.గోపి రెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎమ్. చంద్రారెడ్డి, డాక్టర్ రాం చంద్రారెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ గిరి, డాక్టర్ వెంకన్న, రాజాపేట ఆఫీస్ సబర్డినేట్ శ్రీకాంత్, గోపాల మిత్రులు కిషన్, ఉదయ్ రామచందర్, మహేష్ లు శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన అభిలాష్ రెడ్డి గ్రూప్ కంపెనీ నాగరాజు ఆయుర్వేద జోనెక్స్ కంపెనీ శ్రీశైలం కిరణ్ రెడ్డి బీసీ కంపెనీ స్కైఈసీ సి కంపెనీ నవీన్ మైక్రోలాక్స్ కంపెనీ సిహెచ్ సుమన్ కార్గిల్ కంపెనీ శ్రీకాంత్ అండ్ శ్యామ్ నేచర్ రెమిడీస్ కంపెనీ వారు, పాడి రైతులు పాల్గొన్నారు.

## రాజపేట లో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

రాజాపేట, జూలై 18 ప్రభాతవార్త



రాజపేట మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం ఏడిఏ శాంతి నిర్మల ఏవో పద్మజ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, ఈపాస్ మిషన్ ఇతర వివరాలను పూర్తిగా తనిఖీ చేసి ఫర్టిలైజర్ యజమానులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజపేట మండలంలో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని సొసైటీలు, ఆగ్రోస్, ప్రైవేటు డీలర్ల వద్ద యూరియా ఉందని కొరత ఏమీ లేదని తెలిపారు అవసరమైన రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లను చూపించి యూరియా పొందాలని ఎకరానికి రెండు లేక మూడు బస్తాలు యూరియా తీసుకోవాలని, మండలానికి అవసరమైన యూరియాను అందజేయనున్నట్లు చెప్పారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన గీతారెడ్డి



తుర్కపల్లి, జూలై 18 ప్రభాత వార్త

తుర్కపల్లి మండల ఎంపీడీవో గా లెంకల గీతారెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడు చింతలపల్లి మండలం నుండి తుర్కపల్లి మండలంకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు

# ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయి

**ముగ్గురు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగోన్నతి.**

*సూర్యాపేట జూలై 18 ప్రభాతవార్త:*

ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయి, ఎస్పీ నర్సింహా అన్నారు. నడిగూడెం పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ వి.ఉపేందర్, పాలకివీడు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బి.వెంకటేశ్వర్లు, మునగాల పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ జి.శ్రీకాంత్ లు ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రమోషన్ పొందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు.



క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఏఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏఆర్ డియస్పి నరసింహా చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలి

*సూర్యాపేట జూలై 18 ప్రభాతవార్త:*



లక్ష మంది రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించడం, రైతుల న్యాయ అవసరాలపై అధ్యయనం చెయ్యడం కోసం లీఫ్స్ సంస్థ బృందం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 28 నుండి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామాల మీదుగా 2400 కిలోమీటర్లు పర్యటించనున్నదని వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు,డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఆయన మాట్లాడారు.దుక్కి దున్నే నాటి నుండి పండించిన పంటను మార్కెట్లో అమ్మేదాకా రైతులు ఎదుర్కనే సమస్యలు ఎన్నో వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, మారుతున్న సవాళ్లకు తగ్గట్టుగా సాగు సాఫీగా సాగడం కోసం ఎన్నో చట్టాలు వచ్చాయి. భూమి మరియు వ్యవసాయానికి సంబంధించి ఇప్పుడు రాష్ట్రంలో రెండు వందలకు పైగా చట్టాలు అమలులో ఉన్నాయి.వీటిని తెలుసుకొని వినియోగించు కొగలిగితెనే ఏరువాక సాగే పరిస్థితి భూమి సమస్యలు ఉత్పన్నమైనపుడు నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వల్ల నష్టం వాటిల్లినప్పుడు మార్కెట్ మోసాలు జరిగినప్పుడు పంటల భీమా అందనప్పుడు ఇలా పలు సందర్భాలలో రైతులకు చట్టాలతో అవసరం ఏర్పడుతుంది.అందుకే ప్రతి రైతుకు చట్టాలు తెలియాలి. ఆ చట్టాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలి.తెలంగాణాలోని లక్ష మంది రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించాలనే లక్ష ్యం తో భూమి సునీల్ సారథ్యంలో నడుస్తున్న లీఫ్స్ సంస్థ సాగు న్యాయ యాత్రను ప్రారంభిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా లీఫ్స్ బృందం జూన్ 28 నుండి అక్టోబర్ 2 వరకు ఎనిమిది వెయ్యిల గ్రామాల మీదుగా 2400 కిలోమీటర్లు పర్యటించి పదివేల మంది రైతులను నేరుగా కలిసి, వారికీ కీలకమైన వ్యయవసాయ చట్టాలను వివరిస్తుంది. భూమి, విత్తనం, సాగు నీరు, పంట రుణాలు, పంటల భీమా మరియు వ్యయవసాయ మార్కెట్లకు సంబంధించి అమలులో ఉన్న కీలక చట్టాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని రైతులకు అందజేస్తుంది. ఈ పదివేలమంది తలా ఒక పది మందికి ఈ విషయాలు తెలియజేసేలా ప్రయత్నం చేస్తుంది. ఈ యాత్రలో భాగంగా రైతుల న్యాయ అవసరాలపై అధ్యయనము చేస్తుంది.ఈ అధ్యయనం రైతులకు మెరుగైన ఉచిత న్యాయ సేవలు అందించడానికి ఉపయోగపడుతుంది.ఇలాంటి అధ్యయనం చెయ్యడం, రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించడం,ఈ రెండు వినూత్న ప్రయత్నాలు దేశంలోనే మొదటిసారి అని అన్నారు.

# ఈనెల 23న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

*తుంగతుర్తి. జూలై 18.ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న జరిగే పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని శిదీలీగె రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ పిలుపునిచ్చారు. . ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, అనుమతి లేని ప్రైవేట్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.8వేల కోట్ల రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. విద్యాశాఖకు




మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బంద్ కు విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు భార్గవ్, రహీం, పార్థు, అజీముద్దీన్, జీవన్, లక్ష్మణ్, యాసిన్, పండు, శంకర్, నవదీప్, కౌశిక్, భరత్, తేజ, విక్రమ్, నదీర్, రియాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నీళ్లిచ్చి రైతులను ఆదుకోవాలి

*తుంగతుర్తి . జూలై 18.ప్రభాతవార్త.*

,సూర్యాపేట ల రైతాంగానికి ప్రభుత్వం వెంటనే కాళేశ్వరం నీళ్లిచ్చి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఫ్లెక్సీలతో విచిత్ర వేషధారణ ధరించి నిరసన



వ్యక్తం చేసి మాట్లాడుతూ కాళేశ్వరం వద్ద గోదావరి నది పొంగి నీళ్ల సముద్రం పాలవుతున్న ప్రభుత్వం నిరక్ష ్యం వహిస్తుందని, కన్నెపల్లి వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి మోటార్లు నడిపి కరువుతో అల్లాడుతున్న తుంగతుర్తి ,సూర్యాపేట ప్రాంత రైతాంగానికి కాళేశ్వరం నీళ్ల ఇవ్వాలన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువు అని, వర్షాలు కురవకపోవడంతో గ్రామాల్లో వరుణదేవుడు కరుణించాలని కప్ప కాముడు ఆడుతున్నారని, ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే కాళేశ్వరం జలాలను విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు మట్టిపెల్లి శ్రీశైలం, దొంగరి శ్రీనివాస్, గోపగాని రమేష్ గౌడ్, మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య, కడారి దాసు, మట్టిపెల్లి వెంకట్, సింహాద్రి, క్రాంతి, గోపగాని వెంకన్న, నల్లబెల్లి వెంకటేష్, బొంకూరి మల్లేష్, మల్లెపాక రాములు, షేక్.జానీ. లాకావత్ యాకూ, మాజీ ఎంపీటీసీ నరేష్, గాజుల యాదగిరి, ఆకారపు భాస్కర్, చింతకుంట్ల మనోజ్, చింతకుంట్ల సురేష్, దూదిగాని లింగయ్య, భగవాన్, లాకావత్ దశరద, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# కస్తూరిబా గాంధీ పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్

*తిరుమలగిరి జూలై 18 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా కాలెక్టర్ ఆదేశాలు మేరకు కస్తూరి బా గాంధీ పాఠశాల మరియు మోడల్ స్కూల్ అనంతరం ల లో హాస్టల్స్ మండల తహసీల్దార్ హరిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు కంప్లైంట్ బాక్స్ పిర్యాదుల పెట్టె మరియు మెనూ ప్రకారం భోజనాలు నాణ్యతను పరిశీలించారు మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సక్రమంగా పాఠాలను భోదించాలని ఆయన సూచించారు అదేవిధంగా రికార్డులు సక్రమంగా నిర్వహించాలని మెస్ కమిటీ కి కొనుగోలు మరియు రోజువారీ వాడుతున్న సరుకుల వివరాలు తెలియ పరిచి రిజిస్టర్ లో సంతకాలు తీసుకోవాలని ఆయన తెలిపినారు ఈ కార్యక్రమామంలో మండల విద్యాధికారి ఐ శాంటయ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రత విషయంలో రాజీ ఉండదు.

*సూర్యాపేట జూలై 18 ప్రభాతవార్త:*



పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం స్థానిక 41వ వార్డులో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంతరెడ్డి మాట్లాడుతూ, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీకి తావుండదన్నారు. ప్రతి వీధి, ప్రతి కాలనీ శుభ్రంగా ఉండేలా అధికారులను కట్టుదిట్టంగా నియమించి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.వార్డులో డ్రైనేజీ, తాగునీటి సరఫరా, దోమల ఉధృతి వంటి అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలతో సమన్వయంతో సమస్యలు పరిష్కరించడమే లక్ష ్యంగా మున్సిపాలిటీ ముందడుగు వేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు డి.ఇ .సత్యారావు ,సానిటరీ ఇన్స్పెక్టర్ , సారగండ్ల శ్రీనివాస్ ,మాజీ కౌన్సిలర్ షఫీ ఉల్లా,అయూబ్ ఖాన్,కుమ్మరి కుంట్ల లింగయ్య ఏ.ఇ.తిరుమలయ్య , వార్డు అధికారీ సొమగాని శ్వేతఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ ,టీఎంసీ శ్వేత స్థానిక ప్రజలు పాల్గొని . వారు కమిషనర్కు తమ సమస్యలు వివరించగా, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే.

*తిరుమలగిరి జూలై 18 ప్రభాతవార్త.*

జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం నాడు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి తిరుమలగిరి సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు తుంగతుర్తి అభివృద్ధికి సహకరించాలని కోరారు తుంగతుర్తి నియోజకవర్గానికి మంజూరైన అభివృద్ధి పనులను త్వరలో మంజూరు చేసి ప్రారంభించాలని ముఖ్యమంత్రిని కోరారు.




## ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలి

*గుండాల ,జులై 18 ప్రభాతవార్త:*

ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సునంద కోరారు. శుక్రవారం ఆమె మండలంలోని మాసాని పల్లి గ్రామం తో పాటు గుండాల మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు .ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న వారికి అధికారులు అన్ని రకాల సహాయ సహకారా లు అందించాలని, ఇల్లు నిర్మించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు .మాసాన్ పల్లి గ్రామంలో వివాదాస్పరంగా ఉన్న బస్టాండ్ నిర్మించే ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు .అనంతరం మండల కేంద్రంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇంటి



నిర్మాణ పనులు పూర్తి చేయించుకొని బిల్లు పొందాలని అన్నారు. ప్రభుత్వ నిబంధన ల ప్రకారమేనిర్మించుకొని బిల్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రావు ,మండల పంచాయత్ అధికారి సలీం ,కార్యదర్శి మనోహర్ ,గృహ నిర్మాణ ఏఈ తదితరులు పాల్గొన్నారు

# పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ

*చౌటుప్పల్, జులై 18 ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని రకాల వాహన దారులు పాటించాలని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. వర్షాన్ని లెక్క చేయకుండా ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ ఇతర పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల్లో నిషేదిత మత్తు పదార్ధాలు ఏమైనా రవాణా జరుగుతున్నాయా, పెండింగ్ చలానాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎసిపి మధుసూదన్‌రెడ్డి



మాట్లాతడుతూ వాహన దారులు మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని, మైనర్లు వాహనాలను పడవద్దని, లైసెన్సులు లేకుండా వాహనాలను తీయవద్దన్నారు. నిషేదిత వస్తువులను తరలించినా, ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోయినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో వారితో పాటు ఎస్ఐలు యాదగిరి, ఉపేందర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు అలవర్చుకోవాలి

*బీబీనగర్, జులై 18 ప్రభాత వార్త :*

విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు అలవర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. శుక్రవారం మండలంలోని గూడూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు, వర్చువల్ రియాల్టీ ప్రదర్శనలను, ఇంటి గ్రేటెడ్ లైబ్రరీని తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, వర్చువల్ రియాలిటీ లాంటి సౌకర్యాలు కల్పించి విద్యార్థులు శాస్త్రీయంగా ఎదిగేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు సైన్స్ దృక్పదమును అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో కె సత్యనారాయణ, రాష్ట్ర విద్యాశాఖ సలహాదారు వెంకటరెడ్డి, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం



ప్రతినిధులు భునారెడ్డి ప్రీతి రెడ్డి జి సి ఎన్ ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు అరుణ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు నర్సి రెడ్డి, జ్యోతి, యాదయ్య, శ్రీనివాసులు, ఉమ, అశోక్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

*చౌటుప్పల్, జులై 18 ప్రభాతవార్త*



సంగారెడ్డి జిల్లా పాశ మైలారంలోని సిగాచి ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు సరైన పరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిగాచి ఘటనపై కరపత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని, కటుుంబంలో ఒకరికి పర్మినెంట్‌గా ఉద్యోగం కల్పించాలని, ఎండి.పాషా, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, ప్రజా సంఘాల నాయకులు గోశిక కరుణాకర్, వెంకటేశం, యాదయ్య తదితరులున్నారు.

## సిసి రోడ్డు వేయాలని మున్సిపల్ కమీషనర్‌కు వినతి

*చౌటుప్పల్, జులై 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని మణికంఠ కాలనీలో గల మద్దెలమ్మ దేవాలయం ముందు ఉన్న రోడ్డును సరి చేయాలని కోరుతూ ఆలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కృష్ణా వాటర్ పైపులైన్ కోసం తొవ్వకాలు జరిపారని, దీంతో రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారిందన్నారు. వచ్చే నెలలో ఆలయ బోనాల మహోత్సవాలు ఉన్నాయని, రోడ్డును సిసి రోడ్డు వేసి పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుర్రం నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక అంజయ్య, ముఖ్య సలహాదారులు గోశిక రవి, కార్యవర్గ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, రుద్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

*సంస్థాన్‌నారాయణపురం, జులై 18 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చునగోని దేవేందర్ యాదవ్ అన్నారు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ అత్యధిక సర్పంచులు, ఎంపిటిసిలను గెలిపించుకోవడంతో పాటు జెడ్పీటిసిని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. మోడీ నాయకత్వంలోని కేంద్రంలోని బిజెపి సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ నెల 19,20 తేదీల్లో ఎంపిటిసి స్థానం పరిధిలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు భాస్కర నర్సింహ, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, తంగెళ్ల సత్తయ్య, జక్కర్తి భిక్షపతి, ఆత్కూరి రాములు, బండమీది కిరణ్, సంపతి సుధాకర్‌రెడ్డి, ఎలిజాల శ్రీను, కట్కూరి లక్ష్మీ వెంకటేశం, గొల్లూరి యాదగిరి సాగర్, ఉప్పాగుల గిరిబాబుగౌడ్, జక్కర్తి నర్సింహ, బూస శ్రీను, గూడెల్లి బాలరాజు, కొర్ర నరేందర్, హాథీరాం, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, బద్దం యాదయ్య, జర్పుల వినోద్‌కుమార్, గెండె మల్లేశం, వంటల గణేష్, మెగావత్ చందర్ నాయక్, వాంకుడోతు హాతీరాం, సంపత్ నాయక్ తదితరులున్నారు.



## పేద విద్యార్థులకు అండగా కోకబిఆర్ ఫౌండేషన్

*మోత్కూర్ జులై 18 ప్రభాతవార్త*

పేద విద్యార్థులకు అండగా ఉండి వారికి సహాయ సహకారాలు అందించడమే కోక బీఆర్ఎస్ ఫౌండేషన్ లక్ష్యమని కోక బి ఆర్ ఎస్ చైర్మన్ కోక బిక్షం అన్నారు శుక్రవారం మోత్కూర్ మున్సిపాలి కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 162 మంది పేద విద్యార్థులకు గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం స్వచ్ఛందంగా తాగునీటి బాటిల్ అందజేశారు. అనంతరం కోకబిక్షం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోళ్ల హన్మంత్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నిరంతరం సేవ కార్యక్రమాలు చేస్తున్న బిక్షం ను అభినందించారు. భవిష్యత్ లో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు అరుణాదేవి, జి మల్లేశం, సౌజన్య, లలిత,ఆండాలమ్మ పాల్గొన్నారు

## దివ్యాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే పెంపు చేయాలి:

*ఆత్మకూరు(ఎం), జులై 18 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులు, ఆసరా పింఛన్ దారులకు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని టీ. రేపాక గ్రామంలో విహెచ్పిఎస్ ఆసరా పెన్షన్ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు సిరిపురం శ్రీను ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్ లు హాజరై మాట్లాడుతూ ఈనెల 22న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భువనగిరి జిల్లా కేంద్రానికి హాజరవుతున్నారని, అన్ని గ్రామాలలో విహెచ్పిఎస్ ఆసరా పెన్షన్ హక్కుల పోరాట సమితి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్, ఎరుకల మల్లయ్య గౌడ్, జీగారి మల్లయ్య, నాగసరం రాంనర్సమ్మ, పారుపల్లి అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనగురుకులపాఠశాల పరిశీలించిన జిల్లా కలెక్టర్

*మేళ్లచెరువు జులై 18 ప్రభాతవార్త*



మేళ్లచెరువులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ పరిశీలించారు, ఈ గురుకుల పాఠశాలలో అపరిస్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని బుధవారం విద్యార్థులు ధర్నా నిర్వహించగా నేడు కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు, విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, విద్యపై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు ఆయన వెంట హుజూర్ నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో ఖాజా అజ్గర్ అలీ తదితరులు పాల్గొన్నారు

## బాలకృష్ణ మరణం పార్టీకి తీరని లోటు

భువనగిరి రూరల్ జులై 18 ప్రభాతవార్త



:భువనగిరి మండల పరిధిలోని కూనూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్,జిల్లా నాయకులు డోకె బాలకృష్ణ గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకొని మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి శుక్రవారం ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,అంతిమయాత్ర లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన శ్రవణ్

రామన్నపేట, జూలై 18 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలానికి చెందిన టిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు కాలియా శ్రవణ్ కుమార్ జగదీశ్వర్ రెడ్డి నివాసంలో కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించి పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియ జేశారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

బీబీనగర్, జూలై 18 ప్రభాతవార్త:



మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీబీనగర్ మండలానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నివాసగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువులతో సన్మానం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, బొక్క జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, పొట్ట అంజనేయులు, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, వల్లా శ్రీనివాస్ రెడ్డి, జక్కి నరసింహ్మా, దొంతి రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి బీమా అవసరం

ఆత్మకూరు(ఎం), జూలై 18 ప్రభాతవార్త:



ప్రతి బ్యాంకు ఖాతాదారుడు తప్పనిసరిగా జనరల్ ఇన్సూరెన్స్ (ప్రమాద బీమా) తీసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ జీవితంలోని ప్రమాదాల నుండి, అగ్ని ప్రమాదాల నుండి కారు ప్రమాదాలు, ప్రాణాంతక వ్యాధుల వరకు బీమా పాలసీ మిమ్మల్ని రక్షించగలదు. విపత్తులు జరగకుండా మీరు ఆపలేరుని,కానీ మంచి బీమా పాలసీ ఈ ఊహించని ఖర్చులకు ఆర్థిక కవరేజీని అందిస్తుందన్నారు. జీవిత బీమా మీపై ఆర్థికంగా ఆధారపడిన వ్యక్తులను రక్షించడంలో సహాయపడుతుందన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ.

నాగారం జూలై 18 ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన రేషన్ కార్డులను శనివారం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ హరికిషోర్ శర్మ తెలిపారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా రేషన్ కార్డులు పొందిన లబ్ది దారులు కుటుంబ సభ్యులు నమోదు లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని కోరారు. మండలం లో నూతన కార్డులు 429 కుటుంబ సభ్యుల నమోదు 919 కార్డుల మంజూరు అయినాయి అని తెలిపారు. లబ్ధిదారులు రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ షాహిని బేగం సీనియర్ అసిస్టెంట్ షఫీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా కోల కరుణాకర్

సూర్యాపేట టౌన్, జూలై18, ప్రభాతవార్త:



తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్)మండలం కందగట్ల గ్రామానికి చెందిన కోల కరుణాకర్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కోల కర్ణాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ లు కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజుల్లో రాజకీయ చైతన్యం కల్పిస్తూ రాజ్యాధికారం వచ్చేలా వారిని భాగస్వాములను చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సుంకర బోయిన మహేష్ ముదిరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## తుంగతుర్తి లో ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

తుంగతుర్తి. జూలై 18. ప్రభాతవార్త: , సూర్యాపేట ఎమ్మెల్యే గుంత కండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేకు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.వారికి దేవుడు ఆయురారోగ్య లు కలిగించి భవిష్యత్ లో ఉన్నత రాజకీయ అవకాశం కలిగే విధంగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు గుండాగాని రాములుగౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ శ్రీశైలం ,శ్రీనివాస్, మండల నాయకులు గోపగాని రమేష్, కడారి దాసు, మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య,మల్లెపాక రాములు,లాకావత్ దశరథ,లాకావత్ యాకూబ్, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న,బొంకూరి మల్లేష్ , అన్ని గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో పోటీకి బి ఆర్ ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

తుంగతుర్తి. జూలై 18. ప్రభాతవార్త



తుంగతుర్తి మండలం లోని అన్ని గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కిశోర్ నాయకత్వం లో మెజారిటి స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించు కునే విధంగా ఐక్యంగా కృషి చేయాలని అన్నారు . శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగాని రాములుగౌడ్, కేతిరెడ్డి గోపాలరెడ్డి ,మట్టిపెల్లి శ్రీశైలం,గోపగాని రమేష్ తో పాటు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ దొడ్డ నారాయణరావు సంతాపం

తిరుమలగిరి, జూలై 18 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల చౌరస్తాలో శుక్రవారం నాడు కామ్రేడ్ దొడ్డ నారాయణ రావు సంతాప సభ ఘనంగా నిర్వహించారు. సంతాప సభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల ఆయన యాదగిరి మాట్లాడుతూ కామ్రేడ్ దొడ్డ నారాయణరావ్ గొప్ప త్యాగజీవి ఆయన మరణం సిపిఐ పార్టీ కి మరియు వామపక్ష ఉద్యమానికి పేద ప్రజలకు తీరని లోటు అని అన్నారు. నారాయణ రావు స్వాతంత్ర పోరాట యోధులు , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పేద ప్రజల పక్షపాతి అని కొనియాడారు. పార్టీ ఇచ్చిన పోరాటాలు కాకుండా సామాజిక పోరాటాలు చేసిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. నారాయణరావు చిలుకూరు గ్రామపంచాయతీకి 25 సంవత్సరాలు సర్పంచిగా, ఎంపీపీగా,సింగిల్ విండో ఛైర్మన్ గా, ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. దొడ్డ నారాయణరావు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఇదే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా, రైతు సంఘం జిల్లా సహాయక కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ ఇస్తావత్ మనోజ్ కుమార్, సుంచు సత్తయ్య, కందుకూరి రవి, జంపాల శీను, రావుల పురుషోత్తం, తన్నీరు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు.

తిరుమలగిరి జూలై 18 ప్రభాతవార్త.



సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కుమార్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంకేపల్లి నరోత్తంరెడ్డి,దూపటి రవి గౌడ్, కందుకూరు బాబు, షకీల్,మోడేపు సురేందర్,బర్ల వెంకన్న,మోడేపు వీరన్న,నాని,దయా యాదవ్,గొలుసుల మల్లయ్య,పత్తేపురం త్రిశూల్,కోటగిరి నరేష్,వెంకన్న, కారుపోతుల నరేష్,సోమేష్,మాజీ సర్పంచులు దేవా,రవి నాయక్,కన్నెబోయిన సోమయ్య,భూతం రవి,రమేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

మద్దిరాల /జులై18:ప్రభాత వార్త:

మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి జిలకర చంద్రమోళి వడ్డాణం మధుసూదన్ వల్లపు యాకయ్య గోల్కొండ మల్లేష్ అమృతా రెడ్డి నల్ల మధు జలంధర్ వెంకన్న పాల్గొన్నారు

## ఘనంగా జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

నాగారం జులై 18 ప్రభాత వార

మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో లో శుక్రవారం నాగారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. నాగారం లోని ఆయన నివాసం లో 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు గుండగాని అంబయ్య యారాల రాంరెడ్డి మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు ఈదుల కిరణ్ కుమార్ సీనియర్ నాయకులు దోమల బాలమల్లు చిప్పలపల్లి చిరంజీవి ప్రతినిధులు చిప్పలపల్లి సోమయ్య పేరాల యాదగిరి సుధాకర్ ఈరెటి అంజి వడ్డే పరుశరామ్ తీగుళ్ల ప్రశాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్క సైదులు దేవరకొండ మురళి కన్నెబోయిన మల్లేష్ బండగొర్ల యల్లయ్య కన్నెబోయిన భద్రయ్య యాదగిరి నాగార్జున కన్నెబోయిన కుమార్ కన్నెబోయిన మహేష్ కన్నెబోయిన బాలమ్మ చిప్పలపెల్లి మల్లేష్ బెల్లి నరేష్ ఆవుల బాను శ్రీను గణేష్ పాశం శ్రీనివాసరెడ్డి చిప్పలపల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి కష్టాలు తీర్చేది ఇందిరమ్మ ప్రభుత్వమే

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్, జులై 18 (ప్రభాతవార్త):*





ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల కష్టాలు తీర్చే ప్రభుత్వమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పడమటి సోమారం, వెంకిర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవాపురం, బ్రాహ్మణపల్లి, చిన్న రావులపల్లి, బట్టుగూడెం, గుర్రాల దండి, జంపల్లి, మాదారం, రావిపహాడ్ తండా, రావి పహాడ్, మగ్దుంపల్లి, ఎర్రబెట్టి తండా గ్రామాలలో16.08 రూపాయల హెచ్ఎండిఏ శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వం ఏజెండా అని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ 500 లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పథకం పరిధి 10 లక్షల పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి సొంత అయ్యేలా దేశంలో ఎక్కడ లేని విధంగా అమలు చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. 500 కోట్ల రూపాయలతో బునాది గాని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతుబంధు పథకం ద్వారా రైతులకు డబ్బులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రతి పేదవాడికి రేషన్ కార్డు లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్డులను పంపిణీ చేస్తున్నదని దీనిలో భాగంగానే మన నియోజకవర్గంలో సోమవారం రేషన్ కార్డులను ప్రతి పేదవాడికి అందివ్వనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ తేనటువంటి విధంగా హెచ్ఎండి నిధులు తీసుకువచ్చి, వలిగొండ మినహా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆలోచన అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. 40 కోట్ల రూపాయలతో వివిధ పథకాల ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఇది కేవలం ఇందిరమ్మ ప్రభుత్వం లోనే సాధ్యమవుతుందని తెలిపారు. పల్లెగూడెం నుండి పడమటి సోమారం రోడ్డు, రాఘవాపురం నుండి బ్రాహ్మణ పల్లి వరకు, రాహువాపురం నుండి లక్ష్మీదేవి గూడెం వరకు రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు ఆశించిన పనులను చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా మీ ఆశీర్వాదం ఉండాలని కోరారు. భువనగిరి ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించిన విధంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ముందుగా పడమటి సోమవారం గ్రామంలోని లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి,దండెం ప్రభాకర్, నాయకులు సంధి గారి బసవయ్య, రామకృష్ణారెడ్డి, ప్రదీప్ గౌడ్, చింతల శ్రీనివాస్ రెడ్డి, గండు బసవయ్య యాదవ్, ఆరే నరసింహ్మా, సప్పిడి సంజీవరెడ్డి, సామల ప్రవీణ్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాములు నాయక్, పాండాల రమేష్, అశోక్ రెడ్డి, రక్తిని కృష్ణ, చంద్రయ్య, దేవదాసు, అంబెపు బాలరాజు, బద్దం వాసుదేవ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సోమశివ దేశం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను మంజూరు చేస్తాం

*భువనగిరి, జులై 18 (ప్రభాతవార్త):*



అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం ఆలేరు నియోజకవర్గ స్థాయిలో యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ నందు అహార భద్రత కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...ప్రజా పాలన లో భాగంగా అర్హులైన లబ్దిదారులకు ఆలేరు నియోజకవర్గంలో కొత్తగా 5,600 రేషన్ కార్డులు మంజూరీ చేయడం జరిగిందని,15,632 యూనిట్లు నూతనంగా రేషన్ కార్డులో అదనంగా నమోదు చేయడం జరిగిందన్నారు .ఆలేరు నియోజకవర్గంలోనే సుమారుగా 36 వేల మందికి 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారని, ఈ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పనతో ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారో అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యం తో కడుపునిండా తినాలని గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేదవారి సొంతింటి కల నెరవేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు, మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ గా మారి నిర్మాణాలు చేపట్టారన్నారు. పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళ సంఘాల కు రుణాలు ,ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. రైతులు సన్న రకం వడ్లు పండించిన వారికి 500 రూపాయలు బోనస్ ఇచ్చామన్నారు. అవే సన్న బియ్యం రైస్ మిల్లులకు తరలించి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో కొత్తగా పెళ్లయిన, పిల్లలు పుట్టిన వారిని రేషన్ కార్డులు చేర్చాలంటే అనుమతించలేదని, ఈ ప్రభుత్వం రేషన్ కార్డులో లబ్ధిదారులు నమోదుకు నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఒక పండుగ వాతావరణంలో అమలవుతున్నాయన్నారు. అందులో భాగంగా ముఖ్యంగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చి ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రేషన్ కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు.రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని , ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని రేషన్ కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశం అన్నారు. జిల్లాలో 1/4 అధిక శాతం ఆలేరు నియోజకవర్గ లబ్ధిదారులకే కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరైతే తొందరగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేపడుతారో వారికి ఆలేరు శాసనసభ్యులు నూతన వస్త్రాలు ,గొర్రె పొట్టేలు అందించడం ఎంతో అభినందనీయమని ,అందుకు ప్రతి ఒక్కరు వారికి కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు.

# హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంట్ చేసిన ఉప ముఖ్యమంత్రి

### రాష్ట్రంలో అన్ని పవర్ ప్రాజెక్టులలో యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 18*



రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ ను ఆయన సందర్శించారు,,పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలి,అన్ని ప్రాజెక్టుల పనులపురోగతిని,ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ప్రణాళిక తయారు చేయాలన్నారు,ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలి ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షలు ముందు నుండే నిర్వహించాలి, ప్రతి సంవత్సరం పవర్ కు డిమాండ్ పెరుగుతుంది,సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని,ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని,రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీ పై దృష్టి సారించాలి ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు.గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ను అందించగలిగాము, ఇందుకుగాను శాఖలోని అధికారులు,సిబ్బందిని అభినందించారు.విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని,రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,స్థానిక నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ,శంకర్ నాయక్,అదనపు కలెక్టర్లు జే.శ్రీనివాస్,నారాయణ అమిత్,హైడల్ డైరెక్టర్ పి.బాలరాజు,సిఇ నారాయణ, ఎస్ఈ లు వెంకటరమణ,ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం,సివిల్ ఎస్ ఈ డి.రామకృష్ణారెడ్డి,సిఈ మంగేష్ కుమార్,ఈ ఉపేందర్,నల్గొండ జిల్లా ఎస్ శరత్ చంద్ర పవర్,మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు,నాగార్జునసాగర్ సీఐ శ్రీను నాయక్, జెన్కో ఆర్ ఐ ప్రతాప్ నాయుడు,సాగర్ డ్యామ్ ఆర్ఐ శ్రీనివాసరావు,విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య,తదితరులు ఉన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి

హుజూర్ నగర్ టౌన్, జులై 18 ప్రభాత వార్త : నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ లో సమస్య లను చొరవ తీసుకొని నిధులు ఇచ్చి పరిష్కరించాలని భారీ నీటిపా రుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమా ర్ రెడ్డికి శుక్రవారం సిపిఎం పార్టీ నాయకులు వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు నాగారపు పాండు మాట్లా డుతూ వంద పడకల ఆసుప త్రిలో గుండె జబ్బుల డాక్టర్, డాక్టర్లను, బ్లడ్ బ్యాంక్, సిటీ స్కానింగ్ తో పాటు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని అన్ని రకాల రక్త మలమూత్ర పరీక్షలు నిర్వహించేలా వసతు లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పశువుల హాస్పటల్లో



పూర్తిస్థా యి డాక్టర్, సిబ్బందిని నియమించాలన్నారు. పశువుల వైద్య చికిత్స కోసం అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. అంతే కాకుండా నియోజక వర్గంలో చేపట్టిన సాగ ర్ కాలవ లైనింగ్ పనులను నాణ్యతతో నిర్మించే లా కాంట్రాక్టర్లను ఆదేశించాలని కోరామన్నారు. రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసి పేదలకు అందించాలని కోరుతున్నామన్నారు. సాగర్ ఎడమ కాలువ నీరు వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి పల్లె వెంకట రెడ్డి, నాయకులు దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, పోసనబోయిన హుస్సే న్, పాశం వెంకటనారాయ ణ, శ్రీలం శ్రీను, చిన్నం వీరమల్లు, చింతకాయల పర్వతాలు, చింత కాయల మల్లయ్య, ఇంటి తిరప య్య, మదూరి నరసింహాచారి, పంగ వెంకటి, శీలం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో జగదీష్ రెడ్డి పాత్ర మరువలేనిది

గరిడేపల్లి, జూలై 18, ప్రభాతవార్త : మలిదశ తెలంగాణ ఉద్యమ నేత మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో శుక్రవారం మాజీమంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ వెంట రాష్ట్ర సాధన కోసం పోరాడిన వారిలో జగదీశ్ రెడ్డి ఒకరిని ఆయన గుర్తు చేశారు పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో మంత్రిగా పనిచేసిన జగదీశ్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాలను ప్రగతి పదంలో నడిపిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్తగా ఏర్పాటు




అయిన జిల్లా కేంద్రాలైన ప్రాంతాలను వాటి రూపురేఖలను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెండెం వీరయ్య గౌడ్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మా శక్తి శ్రీహరి, మాజీ ఎంపీటీసీలు కడియం స్వప్న, కడప ఇసాక్, మాజీ సర్పంచులు బొలిశెట్టి సుధీర్, కర్నాటిక్ నాగిరెడ్డి, నాయకులు రవికుమార్, శోభన్ బాబు, వెంకన్న, ప్రధాని సైదులు, పిల్లి అంజయ్య, దొంతగాని రాంబాబు, తెల్లబాటి నరేష్, అనిల్, రాజమల్లు, నగేష్, సుందరయ్య, అప్పయ్య తదితరులు పాల్గొన్నార

# రోడ్డు పనులను అడ్డుకున్న రైతులు

హుజూర్ నగర్ రూరల్, జూలై 18, ప్రభాతవార్త:



మండలం లోని వేపలసింగారం గ్రామంలో నిర్మిస్తున్న రోడ్డు పనులను రైతులు శుక్రవారం అడ్డుకున్నారు. ఇటీవల వేపలసింగారం నుండి కందిబండ వరకు మంజూరైన రోడ్డు పనులు గుత్తేదారు మొదలుపెట్టారు. అయితే రోడ్డు పనులకు మట్టి ని తెచ్చి పోయాల్సి ఉండగా సదరు కాంట్రాక్టర్ రోడ్డు పక్కన ఉన్న పొలాల్లో జెసిబి తో 4 నుంచి 6 అడుగుల గుంట పెట్టి మట్టిని తోవ్వి రోడ్డు పనులకు వాడుతున్నారని



రైతులు వాపోయారు. రోడ్డువెంట 10 కుంటల కన్నా తక్కువ భూమిఉన్న దళిత రైతులే ఉన్నారని, పొలాలకు నాట్లు వేసే సమయం లో తమ పొలాలకు వెళ్ళడానికి వీలు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదికారులు స్పందించి తమ పొలాల్లో తీసిన గుంతలను పూడ్చి , బయట నుండి మట్టి తెచ్చుకుని రోడ్ పనులు నాణ్యతతో చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అడ్డుకున్నవారిలో ఆదూరి నగేష్ ,బండారు సైదులు, వడిగ వీరయ్య ,సుధాకర్ వెంకయ్య ,కోటేశ్వరరావు ,శ్రీను తదితరులు ఉన్నారు .

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

మోటకొండూర్ జులై 18 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. శుక్రవారం మోటకొండూర్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఇండ్ల స్లాబ్ దశ పూర్తి అయిన మిగిలి ఉన్న పనులు కూడా పూర్తి చేసుకుంటే వెంటనే డబ్బులు పడతాయని అన్నారు. .గ్రామంలో ఇసుక మట్టి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు ఇచ్చుట మట్టి కొరత లేకుండా సరఫరా చేయాలని తాసిల్దార్, ఎంపీడీవో లను ఆదేశించారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు అనంతరం మోటకొండూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కింద అందిస్తున్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు మెనూ ప్రకారం మంచి రుచికరమైన భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందితో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మైనో ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేసి మంచి మార్కులత అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మైనో ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత అయ్యేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, ఎం పి ఓ, హౌసింగ్ ఏఈ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

గరిడేపల్లి, జూలై 18, ప్రభాతవార్త



:సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఆడిట్ అధికారి శ్యాంసుందర్ సూచించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ ను ఆయన తనిఖీ చేశారు. ఆహారాన్ని ఎప్పటికప్పుడు వేడిగా వండి పెట్టాలని, హాస్టల్ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో గదులు సరిపోవట్లేదని ఆయన దృష్టికి తేవడంతో జిల్లా కలెక్టర్ కు విషయాన్ని తెలియజేస్తానని, అదనంగా మరో కుక్ ను అలాట్ చేసేందుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు ఏర్పాటు చేసే సౌకర్యాలలో ఎలాంటి లోటు ఉండకూడదని తెలిపారు. అనంతరం గడ్డిపల్లి, మర్రికుంట నర్సరీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సైదా నాయక్, హాస్టల్ వార్డెన్ వరప్రసాద్, నర్సరీ సిబ్బంది మేడిపల్లి పురుషోత్తమ్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి



గరిడేపల్లి, జూలై 18, ప్రభాతవార్త : సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన గరిడేపల్లిలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వచ్చే వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, మెదడు వాపు వ్యాధులు వస్తాయన్నారు. వర్షాకాలంలో దోమలు కుట్టకుండా జాగ్రత్తగా చూసుకోవాలని దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పగటి పూట దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ జ్వరం వస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లో మన చేతల్లోనే ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ చేతుల శుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు ప్రతి ఒక్కరు చేతులను శుభ్రపరుచుకోవాలని సూచించారు. చేతుల శుభ్రతకు సంబంధించిన ఆరు పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీంతోపాటు విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి వివిధ పరీక్షలు చేశారు. పాఠశాల వంటగదిని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ ఎన్ అంజయ్య గౌడ్, వెంకటరమణ, కస్తూర్బా ఎస్ ఓ శైలజ, ఉపాధ్యాయులు ఆశ, ఉమా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. జులై 18 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ృనరసింహా స్వామి ఆల



యంలో శ్రీ రాజ్యలక్ష్మి ృ చెంచు లక్ష్మి ృ సమేత శ్రీ లక్ష్మీ ృనరసింహా స్వామి నిత్య కళ్యాణం ను అ ర్చ కు ల ు శా స్త్రో క్తం గా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ృనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాధికారిక దిశగా మహిళలు- ప్రతీ మహిళ కోటీశ్వరులు కావాలి

## - మహిళశక్తి సంబరాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సాధికారిక దిశగా కొనసాగుతున్న నియోజకవర్గంలోని ప్రతీ మహిళ కోటీశ్వరురాలు కావాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకాంక్షించారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని సిరిపురం గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గస్థాయి ఇందిర మహిళశక్తి సంబరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరిపాల్గొని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లతో కలిసి సభను ప్రారంభించారు. ఈసందర్భంగామహిళ శక్తి సంబరాలు పురస్కరించుకుని అతిథులు కేక్‌ను కట్ చేయించి మహిళలకు తినిపించారు. అనంతరం మహిళ సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రగతిలో కొనసాగుతున్న పలువురు తాము చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు. మరింత ప్రోత్సాహాన్ని అందిస్తే పరిశ్రమల స్థాపనకు సంసిద్ధత వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. ఒక మహిళ తన కుటుంబంకోసం తన అభివృద్ధి కోసం 50వేలు సంపాదించడమే కాక తనతోపాటుగా నలుగురికి ఉపాధి చూపెట్టడం గొప్ప విషయం అన్నారు. మహిళలు సాధికారిక దిశగా కొన సాగుతుండడంతో ప్రభుత్వం కూడా అత్యంత మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతీపథకం మహిళల పేరుతోనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తన నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రతి మండలంలోనూ బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్ వంటివి తప్పనిసరిగా మంజూరు చేయిస్తానన్నారు. సంఘ సభ్యురాలుగా ఉన్నవారికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కుటుంబంలోని వారు ఆకస్మికంగా చనిపోతే 10లక్షలు బీమా అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఆ మహిళ పేరుపై రెండు లక్షల రుణం ఉంటే మాఫీ చేయడం జరుగుతుందన్నారు. మీలో ఉన్న శక్తిని సమాజం గుర్తించిందన్నారు. మండల సమాఖ్య భవనాలు నిర్మాణాలకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సంపాదనతో పాటు పిల్లల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు బానిస కానీయరాదన్నారు. వారిని క్రమశిక్షణలో పెడుతూ ఉన్నత చదువులు చదివించాలన్నారు.

### - మహిళా సంఘాల కార్యకలాపాలు ప్రశంసనీయం..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జిల్లాలో స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ మహిళా సంఘాల కార్యకలాపాలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు అంటే మామూలు విషయం కాదని గ్రామానికే ఆదర్శ వ్యక్తులు అన్నారు. పాఠశాలలో అభివృద్ధి పనులు తమ పిల్లలు కోసమే చేపడుతున్నట్లుగా పూర్తి చేయటం మహిళా శక్తికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నిర్దేశించినట్లుగా పాఠశాలల ప్రారంభ దశలోని నిర్ణీత సమయం కంటే ముందుగా స్కూల్ యూనిఫామ్ అందించడం మహిళా శక్తికి తార్కాణంగా తెలియజేశారు. మధ్యాహ్నం భోజనం పథకంలోనూ పేరెంట్స్ మీటింగ్‌లలో మహిళా సంఘాల పాత్ర వర్ణించరానిదన్నారు. ప్రతిమండలంలో ఇందిరా మహిళా క్యాంటీన్స్ ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ఆగస్టు 15వ తేదీలోపు వనిత టీస్టాల్స్ 50వరకు లక్ష్యంగా రూపొందించామని, వనిత టీస్టాల్స్ లలో జిరాక్స్ సెంటర్, స్టేషనరీ వంటివి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు చదువు లేకుండానే వ్యాపారాలలో రాణించడం అద్భుతంగా ఉందని విద్య కొనసాగిస్తే మరింత అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. జిల్లాలో ఓటర్లలో సగభాగం మహిళలే ఉన్నారని, ప్రస్తుతం మహిళా సంఘాలలో ఉన్న మహిళల కంటే రెట్టింపు మహిళలు సంఘాలలో చేరవలసిన అవసరం ఉందన్నారు. ఆదిశగా మహిళా సంఘాలు కృషిచేసి వారి జీవితాలకు మార్గదర్శకులు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య, ఆర్డిఓ డిఎస్ వెంకన్న, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి వసంత, డిపిఎం నళిని, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ ఫోర్‌ట్వంటీలే..!

## - బీఆర్ఎస్-కాంగ్రెస్‌పార్టీ రెండు ఒక్కటే
## - స్థానిక సంస్థల ఎన్నికలకు రెడీగా ఉన్నాం
## - బీజేపీ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయగా, కాంగ్రెస్‌పార్టీ ఫోర్‌ట్వంటీ హామీలతో అధికారంలోకి వచ్చి బీజేపీ పార్టీని అధికారంలోకి రాకుండా ఇరుపార్టీలు లోపాయి కారి ఒప్పందంతో అడ్డుకున్నాయని బీజేపీ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ అన్నారు. జనగామలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల లో అభివృధి చేసి ఎన్నికలకు వెళ్తున్నాం అన్నారు, తాము స్థానిక సంస్థల ఎన్నికలకు రెడీగా ఉన్నామని అన్నారు, కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఒక సవాల్ అని...ఏ గ్రామ పంచాయతీలో వెళ్లి అభివృద్ధి ఎవ్వరు చేశారో చూద్దాం అని అన్నారు. పది సంవత్సరాలు కాలంలో కేసీఆర్ తెలంగాణను సర్వ నాశనం చేసారని విమర్శించారు, అతి తక్కువ సమయంలో ప్రజా వ్యతిరేకత ఏర్పడ్డ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ అని, ఇచ్చిన హామీలు అన్ని 420హామీలేనని అన్నారు బండి సంజయ్, తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మించి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందన్నారు. మరోపక్క ఫోన్ ట్యాపింగ్ చాలా దరిద్రం అని, ఫోన్‌ట్యాపింగ్‌తో కేసీఆర్ ఫుల్ ఎంజాయ్ చేశారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసి ఇప్పుడు మేము చేయలేదు అని చెప్పడం సిగ్గు చేటన్నారు. అలాగే రిజర్వేషన్‌ల పై మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్‌కు తాము వ్యతిరేకం కాదుకాని అందులో 10 శాతం రిజర్వేషన్ ముస్లింకి ఇస్తా అంటే మేము ఒప్పిలుకోమన్నారు. ముందుగానే ముస్లింలకు ఈడబ్ల్యుఎస్ కింద నేరంద్ర మోదీ ఇచ్చిన రిజర్వేషన్‌లో వారు లబ్ధిపొందుతున్నారని, బీసీలకు నరేంద్రమోడీ 27శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం 42శాతంలో బీసీ రిజర్వేషన్ నుంచి పదిశాతం ముస్లింలకు కేటాయించడంతో అందులో ఉండే 32శాతంలో 27శాతం నరేంద్రమోడీ ఇచ్చిన రిజర్వేషనేనని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది ఐదుశాతమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలు, అభివృద్ధిని పక్కనపెట్టి పరస్పరం బూతులు తిట్టుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. ఈ పార్టీలు తిట్ల పురాణంతో వార్తలకెక్కి, బీజేపీ అభివృద్ధి కార్యక్రమాలకు స్థానం లేకుండా చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ తిట్లతోనే పోటీ చేస్తాయేమోనని ఆయన ఎద్దేవా చేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, నిధులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. మోదీ ప్రభుత్వం 11ఏళ్లలో గ్రామాలకు ఇచ్చిన నిధులతో బీఆర్ఎస్ యొక్క 10ఏళ్ల, కాంగ్రెస్ 19నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని పోల్చి చర్చించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలు రూ.2500 మహిళలకు, తులం బంగారం, స్కూటీ, రూ.4వేలపెన్షన్, 2లక్షల ఉద్యోగాలు వంటివి నెరవేర్చడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ 10ఏళ్ల పాలనలో సర్వనాశనం జరిగిందని ఆరోపించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మోదీ ప్రభుత్వం సాకారం చేస్తోందని, ఇది తెలంగాణ యువతకు ఉద్యోగాలు, పరిశ్రమల వృద్ధిని తెస్తుందని తెలిపారు. అయితే బీఆర్ఎస్ భూములు ఇవ్వకుండా ఆలస్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య "లోపాయికారీ ఒప్పందం" ఉందని, బనకచర్ల విషయంలో డ్రామాలు ఆడుతు న్నాయని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీఆర్ఎస్ దుర్మార్గాలను బయట పెడతామని తెలిపారు. ఇపుడు కాంగ్రెస్ కూడా ట్యాపింగ్ చేస్తోందని ఆయన ఆరోపించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నూతనకల్‌లో అడపా ఆధ్వర్యంలో గడ్డి మందు పిచికారి



తల్లాడ, జులై 18, ప్రభాతవార్త

తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో గ్రామ పెద్ద కళ్యాణపు వెంకటయ్య ఆధ్వర్యంలో అడపా అనిల్ సహకారంతో రూ. 10 వేలతో గడ్డి మందు తెప్పించి ఊరు మొత్తం పిచికారి చేయించారు. ఊళ్ళో డ్రైనేజీలలో బాగా గడ్డి పెరిగి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో వైరల్ ఫీవర్స్ సోకకుండా ముందస్తు చర్యగా గడ్డిమందు పిచికారి చేయించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. అయితే అడపా అనిల్ స్థానిక ఎమ్మెల్యే రాగమయికు ప్రధాన అనుచరుడిగా కొనసాగుతుండగా నూతనకల్ స్వగ్రామం కావడంతో గ్రామంపై ఉన్న అభిమానంతో రూ. 10 వేలు ఖర్చు పెట్టి ఊరు మొత్తం గడ్డిమందు పిచికారి చేయించడం అభినందనీయం. ఈ సందర్భంగా గ్రామస్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సులోచన కుటుంబాన్ని ఆదుకున్న తోటి ఉద్యోగులు



తల్లాడ, జులై 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మోదుగు సులోచన కుటుంబానికి తోటి ఉద్యోగులు అండగా నిలిచారు. సులోచన కుటుంబ సభ్యులకు ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు తాళ్ళ రాణి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు జిల్లా, మండల స్థాయిలో తమ సహాయార్థం రూ. 18 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రమణా, నాగమణి, శశిరేఖ, జ్యోతి, శైలజ, రాణి, కృష్ణకుమారి, ధనలక్ష్మి, అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనగురుకులపాఠశాల పరిశీలించిన జిల్లా కలెక్టర్

మేళ్లచెరువు జూలై 18 ప్రభాతవార్త



మేళ్లచెరువులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ పరిశీలించారు, ఈ గురుకుల పాఠశాలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని బుధవారం విద్యార్థులు ధర్నా నిర్వహించగా నేడు కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు, విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, విద్యపై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు ఆయన వెంట హుజూర్ నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో ఖాజా అజ్గర్ అలీ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*డిండి, జూలై 18, ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రములో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలో టిఆర్ఎస్ దేవరకొండ నియోజక వర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఆధ్వర్యములో తెలంగాణా రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనముగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు. పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతరాష్ట్ర సమితి మండల నాయకులు పున్న లింగమయ్య, పీర్ మహ్మద్, బల్ముల తిరుపతయ్య, తండు చంద్రయ్య, మహేశ్వరం గోపాల్, జైపాల్, మైనుద్దీన్, బి.ఆర్. యస్ పట్టణ యువజన అధ్యక్షులు మహమ్మద్ రషీద్, జయవర్ధన్ బాసిద్, ఖలీల్, రామస్వామి, నసీర్, గొడుగు శ్రీశైలం, రామచంద్రయ్య, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ పట్టణ పరిసర ప్రాంత ప్రయాణికులకు సూర్యాపేట ఆర్టీసీ వారి శుభవార్త

*ప్రభాతవార్త నకిరేకల్ జూలై 18*




సూర్యాపేట డిపో నుండి హైదరాబాద్ కు డీలక్స్ బస్సులు ప్రారంభించడం జరిగింది. ఇట్టి బస్సులు ఉదయం 6:40 నుండి రాత్రి 9 గంటల 10 నిమిషాల వరకు ప్రతి గంటకు ఒక బస్సు చొప్పున మొత్తం 15 ట్రిప్పులు నడుపుతున్నామని ఈ సర్వీసులు సూర్యాపేట నుండి నాన్ స్టాప్ సూపర్ ఫాస్ట్ సర్వీసులుగా నడపబడుతున్నాయని నకిరేకల్ ప్రయాణికులు ఈ సర్వీస్ లను వినియోగించుకోవాలని సూర్యాపేట డిపో మేనేజర్ జి.లక్ష్మీనారాయణ ప్రకటనలో తెలిపినారు.నాన్ స్టాప్ డీలక్స్ బస్సుల వేళలునకిరేకల్ నుండి హైదరాబాద్ కు వెళ్ళు బస్సు వేళలు: 06. 40, 07.40, 08.40, 09.40, 10.40, 11.40, 12.40, 14.40, 15.40, 16.40,17.40,18.10,19.10,20.10,21.10హైదరాబాదు నుండి నకిరేకల్ కు వెళ్ళు బస్సు వేళలు: 05.10, 06.10, 07.10, 09.40, 10.40, 11.40, 12.40, 13.40, 14.40, 15.40, 17.40, 18.40,19.40,20.40,21.10నకిరేకల్ బస్ స్టేషన్ లో సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు వికలాంగులకు, విద్యార్థులకు బస్ పాసులు మంత్లీ సీజన్ పాసులు ఇవ్వబడునుడిపో మేనేజర్ సూర్యాపేట.

## ఆర్థిక సహాయం అందచేత

*చిట్యాల, జూలై 18, ప్రభాతవార్త*



చిట్యాల మండల ఫోటో, వీడియో గ్రాఫర్ మండల ఉపాధ్యక్షుడు బయ్యా రవి కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు జారి కింద పడి తలకు దెబ్బ తగిలి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. చిట్యాల మండల యూనియన్ సభ్యులు శుక్రవారం 17000 రూపాయలను రవి కి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవసబోయిన సైదులు యాదవ్, కోశాధికారి చొప్పరి లింగస్వామి, సిలవేరు కృష్ణ, చిర్రబోయిన రవి, ఆవుల ఆనంద్, బేక్కంటి సతీష్, రావుల నరేష్ తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై జూలై 23న విద్యాసంస్థల బంద్

### పాఠశాలలు జూనియర్ కళాశాలలు బంద్....!!

### పోలే పవన్ పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు....!!




**ప్రభాతవార్త నకిరేకల్ జూలై 18** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 23న ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని, నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని పోలే పవన్ పిలుపునిచ్చారు, నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పిడిఎస్ యు విద్యార్థుల సమావేశం మరియు ప్రెస్ మీట్ జరిగింది, ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే పవన్ పాల్గొని మాట్లాడుతూ విద్యారంగ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో పెనం లోంచి పోయిన పద్ద చందంగా మారిందని ఎద్దేవా చేశారు, అనేక త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారంగా మారిందని పేర్కొన్నారు, ఒకవైపు ప్రభుత్వ బడులలో సౌకర్యాల లేమి, మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో అందించాలని, బట్టలు, చెప్పులు, ప్లేట్లు, గ్లాసులు, నోట్ బుక్స్ వెంటనే అందించాలని, శిథిలావస్థకు చేరిన బిల్డింగులను తొలగించి నూతన భవనాలను నిర్మించాలని, అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని, అధ్యాపక, ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు, ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, అనుమతి లేని ప్రైవేట్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. 23న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన పాఠశాలలు ఇంటర్ కళాశాల బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో పిడిఎస్ యు నాయకులు ఎండి సోయల్, లోకేష్, రాజు ప్రభాకర్ సురేష్ మాధవ్ వెంకట్ మధు అనిల్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త, జూలై 18:*



హాలియా మున్సిపాలిటీఆరుషి వెంచర్ వై డి ఆర్ నివాసంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి , మాజీ అబ్బాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి పార్టీ నేతలతో కలిసి కేకు ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.పి సుమతి పురుషోత్తం, మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, బి.ఆర్.యస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, తిరుమలగిరి(సాగర్)మండల మాజీ బి.ఆర్.యస్ అధ్యక్షుడు బీవీ రమణ రాజు, వీర్లగడ్డ తండా తాజా మాజీ సర్పంచ్ సంధ్య రాము నాయక్, జిల్లా బి.ఆర్.యస్ నాయకులు కలకొండ వెంక టేశ్వర్లు, హజారి గూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ జలీల్, వీర్లగడ్డ తండా తాజా మాజీ ఉప సర్పంచ్ మనాది శేఖర్ యాదవ్, మండల సీనియర్ నాయకులు మనాది పురుషోత్తం యాదవ్, ముస్లిం మైనార్టీ నాయ కులు అంజాద్ ఖాన్, షేక్ మగ్బుల్, షేక్ జానీ, షేక్ కరీం, షేక్ హుస్సేన్, గుంటక మధుసూదన్ రెడ్డి, నిమ్మల వేణు గోపాల్ రెడ్డి, వీరాజు, మద్ది మడుగు మార్క్, బెజవాడ కృష్ణ, దుండిగల శ్రీను, ఆవుల సైదులు యాదవ్, కొట్టాల శ్రీను, అశోక్ నాయక్, భీమా నాయక్, చింతల శంకర్, నిమ్మల రాజ గోపాల్ రెడ్డి, పలువురు బి.ఆర్.యస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుమడ్లలో ఇంటింటికీ మొక్కల పంపిణీ

*చిట్యాల రూరల్, జూలై 18, ప్రభాతవార్త :*



వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్. ఉపేందర్ ఇంటిం టికి వెళ్లి మొక్కల చొప్పున పంపిణీ చేశారు. ఒక్కో ఇంటికి ఆరు మొక్కలు ఇచ్చినట్లు, అందులో పూలు, పండ్ల మొక్కలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, గ్రామ మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు పల్లపు బుద్ధుడు, నాయకులు జనపాల శ్రీను, పాకాల దినేష్, మేడబోయిన శ్రీను, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, రైతులు, కూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ గ్లాసుల అందచేత

**చిట్యాల, జూలై 18, ప్రభాతవార్త** స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల జూనియర్ అసిస్టెంట్ డి కుసుమ తన భర్త గుండా అరవింద్ జ్ఞాపకార్థం స్టీల్ గ్లాసులు, బిస్కెట్ ప్యాకెట్లను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి మాధవి, ఉపాధ్యా యులు సిహెచ్ శ్రీనివాస్, ఎం తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన సదస్సు

*చిట్యాల, జూలై 18, ప్రభాతవార్త*



కీటక జనిత వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, అవసరాల పరిశుభ్రతపై స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రతను భాగంగా సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగ్ రావు చేతి శుభ్రత గురించి విద్యార్థులకు తెలిపారు. భోజనం చేసే ముందు, బహిర్భూమికి వెళ్లి వచ్చిన తర్వాత ఆరు రకాల చేతి శుభ్రత గురించి వివరిస్తూ కనీసం మూడు సెకండ్లు శుభ్రత చేసినట్లయితే కీటక జనిత వ్యాధులను నుండి రక్షించుకోగలుగుతామని తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికలకు ఐరన్ మాత్రమే పంపిణీ చేశారు. మెడికల్ ఆఫీసర్ వెంకటేశం, ఆరోగ్య కార్యకర్త సరళ, ఆశా కార్యకర్త శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.